www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -93 శనివారం18 జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ధరణి అక్రమాలపై సిట్

- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం
- ఇక పంచాయితీల నిధులను నేరుగా బ్యాంకులో జమ
- ట్రెజరీలో జమచేసే నిబంధన ఎత్తివేసిన కేబినెట్
- జగిత్యాల జిల్లా డిగ్రీకాలేజీలో పోస్టు భర్తీకి ఆమోదం
- పటాన్‌చెరులో ఇందిరమ్మ ఇళ్లకు భూ కేటాయింపు
- బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పునకు ఆమోదం
- దేవాదుల, చిన్న కాళేశ్వరం,
- పాలమూరు- సీతారామల అంచనా వ్యయాల పెంపు



**హైదరాబాద్,జూలై 17: (ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ప్రజా సంక్షేమం, పరిపాలన సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు మూడుగంటలపాటు సమావేశమైన మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా ధరణి, నీటిపారుదల ప్రాజెక్టులు, బుల్లెట్ ట్రైన్, డిగ్రీ కళాశాలల్లో పోస్టుల భర్తీ, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామ పంచాయతీల ఆదాయం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి.క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ధరణిపై దర్యాప్తునకు ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయడంతో పాటు ధరణి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు





# సరికొత్త శకం

## తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

- హర్యానాలో జింద్-సోనిపట్ మధ్య పరుగులు పెట్టనున్న హైడ్రోజన్ రైలు
- హర్యానాలో రూ.12,470 కోట్లకు పైగా విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శ్రీకారం
- ఢిల్లీ-కత్రా మధ్య ప్రయాణ సమయాన్ని 14 నుంచి 6 గంటలకు తగ్గించనున్న కొత్త ఎక్స్‌ప్రెస్‌వే
- కురుక్షేత్రలో ఎలివేటెడ్ రైల్వే ట్రాక్, కొత్త మెడికల్ కాలేజీలను జాతికి అంకితం

**జూలై 17:(ప్రజావినికిడి):** స్వచ్ఛ ఇంధన రవాణా రంగంలో భారతీయ రైల్వే చారిత్రక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఈ రైలు, తన ప్రయాణానికి అవసరమైన విద్యుత్‌ను హైడ్రోజన్‌ను ఉపయోగించి స్వయంగా ఉత్పత్తి చేసుకుంటుంది 2లో...



# సుదీర్ఘ నిరీక్షణకు తెర..

## ఏపీకి వక్ఫ్ రికార్డులు అప్పగించిన తెలంగాణ

- పన్నెండేళ్ల తర్వాత తెలంగాణ నుంచి ఏపీకి చేరిన వక్ఫ్ రికార్డులు
- సుమారు 3,503 ఫైళ్లు, 4,050 సర్వే రిపోర్టులు స్వాధీనం
- ఇది చారిత్రక విజయమని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ వెల్లడి
- తెలంగాణ నుంచి రూ. 55 కోట్లు కూడా రావాల్సి ఉందని వెల్లడి



**హైదరాబాద్,జూలై 17:(ప్రజావినికిడి):** రాష్ట్ర విభజన జరిగి పన్నెండేళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న ఒక కీలక వివాదానికి ఎట్టకేలకు తెరపడింది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వేలాది వక్ఫ్ ఆస్తుల రికార్డులను తెలంగాణ వక్ఫ్ బోర్డు ఏపీకి అప్పగించింది. ఈ బదలాయింపుతో గత పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. మిగతా 2లో...

# న్యాయవాదుల సంక్షేమానికి తెలంగాణ కృషి ప్రశంసనీయం

- రూ.100 కోట్లతో నిధి ఏర్పాటు చేయడం అభినందనీయం
- సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ప్రశంసలు



# రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలి

**నరసరావుపేట, జూలై 17:(ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజల వద్దకే వెళ్లి రుణాలు అందించటం గర్వకారణమని, బ్యాంకులు రుణాలిచ్చే సంస్థలే కాదని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములన్నారు. రైతు భవిష్యత్తు మార్చడానికి, యువత కలలు నెరవేర్చడానికి, పారిశ్రామికవేత్తల లక్ష్యం నెరవేరడానికి రుణాలు ఎంతో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. గత వైసీపీ పాలనంతా సమస్యల సుడిగుండమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రానికి తిప్పలు తెచ్చిందని, కూటమి అధికారంలోకి వచ్చాకే ఆ రుణాల్ని కేంద్ర సహకారంతో రీ -షెడ్యూలుమిగతా 2లో...







# పెరుగుతున్న కరోనా..

- అలర్ట్ అయిన ఏపీ ప్రభుత్వం
- దేశ వ్యాప్తంగా పెరుగుతున్న కరోనా కేసులు
- ఏపీలో ఇప్పటి వరకు 13కి పైగా కేసుల నమోదు
- ఇప్పటికే నలుగురు కోవిడ్ పేషెంట్ల మృతి


Damodar Raja Narasimha

## ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం

# సరికొత్త హెల్త్ స్కీమ్

- ఉద్యోగులు, పెన్షనర్లు సహా 17.88 లక్షల మందికి లబ్ధి
- డిజిటల్ హెల్త్ కార్డుల ద్వారా సేవలు..
- NEHS వెబ్ పోర్టల్ ఆవిష్కరణ
- ఉద్యోగుల వాటాకు సమానంగా ప్రభుత్వ వాటా..
- ప్రత్యేక ట్రస్ట్ ద్వారా నిధుల నిర్వహణ

**హైదరాబాద్,జూలై 17: (ప్రజావినికిడి):** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు చిరకాలంగా నిరీక్షిస్తున్న 'న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్' (ఎన్‌ఈహెచ్‌ఎస్) శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మిగతా 2లో...




## బీఆర్ఎస్ యువ సంగ్రామ సభకు

# హైకోర్టు గ్రీన్ సిగ్నల్

- శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ
- పోలీసులు అనుమతి నిరాకరించడంతో కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా నిర్వహించుకోవాలని స్పష్టమైన షరతులు
- ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్న కేటీఆర్

**హైదరబాద్,జూలై 17: (ప్రజావినికిడి):** బీఆర్ఎస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు తెలంగాణ హైకోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. ' జూలై 18న సరూర్‌నగర్ స్టేడియంలో జరగబోయే యువ సంగ్రామ సదస్సును అడ్డుకొని, నిరుద్యోగ యువత గొంతు నొక్కుదామని ప్రయత్నించిన రేవంత్ రెడ్డి కుట్ర విఫలమయ్యింది. మిగతా 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సరికొత్త శకం

**మొదటిపేజీ తరువాయి**

కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తూ పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుంది.
ఈ 10 కోచ్‌ల రైలు హర్యానాలోని జింద్, సోనిపట్ మధ్య 90 కిలోమీటర్ల దూరాన్ని కేవలం రెండు గంటల్లో పూర్తి చేస్తుంది. 3,200 హార్స్‌పవర్ సామర్థ్యంతో పనిచేసే ఈ రైలు, ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా నిలిచింది. ఈ ఘనతతో హైడ్రోజన్ రైళ్లను నడుపుతున్న అతికొద్ది దేశాల సరసన భారత్ చేరింది.

**రూ.12,470 కోట్లతో రహదారుల అభివృద్ధి**

ఈ కార్యక్రమంతో పాటు హర్యానాలో రూ.12,470 కోట్లకు పైగా విలువైన పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం చేసి, మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా సుమారు రూ.9,680 కోట్ల వ్యయంతో నిర్మించిన 158 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ–అమృత్‌సర్–కత్రా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ వల్ల ఢిల్లీ–కత్రా ప్రయాణ సమయం 14 గంటల నుంచి 6 గంటలకు, ఢిల్లీ–అమృత్‌సర్ ప్రయాణ సమయం 8 నుంచి 4 గంటలకు తగ్గనుంది. ఇది వైష్ణోదేవి యాత్రికులకు, పర్యాటకులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.
అదేవిధంగా అంబాలా–కాలా అంబ్, జింద్–గోహానా జాతీయ రహదారులను కూడా జాతికి అంకితం చేశారు. జింద్–గోహానా రహదారి వల్ల ప్రయాణ సమయం రెండు గంటల నుంచి 40 నిమిషాలకు తగ్గనుంది. హన్సీ–బరవాలా రహదారి విస్తరణ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

**వైద్యం, మౌలిక సదుపాయాలకు పెద్దపీట**

కురుక్షేత్ర నగరంలో రైల్వే క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిర్మించిన ఎలివేటెడ్ రైల్వే ట్రాక్‌ను కూడా ప్రధాని ప్రారంభించారు. ఇది రైలు, రోడ్డు రవాణా వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచుతుంది.రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా భివానీలోని పండిట్ నేకీ రామ్ శర్మ ప్రభుత్వ వైద్య కళాశాల, నార్నౌల్‌లోని మహర్షి చ్యవన్ మెడికల్ కాలేజీ, రావు తులారామ్ ఆసుపత్రిని జాతికి అంకితం చేశారు. ఈ సంస్థల ద్వారా హర్యానాలో వైద్య విద్య, ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి.వీటితో పాటు సిక్కు గురువుల చరిత్ర, వారి త్యాగాలు, దేశ సంస్కృతికి వారు అందించిన సేవలను ఆధునిక టెక్నాలజీతో ప్రదర్శించేందుకు కురుక్షేత్రలో నిర్మించనున్న సిక్కు మ్యూజియానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులన్నీ హర్యానా సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

# పెరుగుతున్న కరోనా..

## అలర్ట్ అయిన ఏపీ ప్రభుత్వం




**అమరావతి, జూలై 17: (ప్రజావినికిడి):**
దేశంలో మరోసారి కరోనా కేసులు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. దేశ వ్యాప్తంగా జులై 1 నుంచి 340కి పైగా కేసులు నమోదయ్యాయి. ఏపీలో కూడా కేసుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. గడిచిన 20 రోజుల్లోనే రాష్ట్రంలో 13కి పైగా కేసులు నమోదయ్యాయి. కడప జిల్లాలో అత్యధికంగా 8 కేసులు నమోదు కాగా, గుంటూరులో 3, విశాఖలో 1, కాకినాడలో 1 కేసు నమోదైంది. మహమ్మారి కారణంగా ఇప్పటికే రాష్ట్రంలో నలుగురు మృతి చెందారు. హోం ఐసోలేషన్‌లో మరో ముగ్గురు ఉన్నారు.
ఆసుపత్రిలో ఇద్దరు కోవిడ్ పేషెంట్లకు చికిత్స అందుతోంది. కృష్ణా జిల్లాకు చెందిన మరో మహిళ కరోనా బారిన పడగా ఆమెకు ఎయిమ్స్‌లో చికిత్స అందిస్తున్నారు. జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం కరోనా బారినపడిన పేషెంట్ల శాంపిల్స్‌ను పూణేలోని ల్యాబ్‌కు పంపించారు. కేసులు ఎక్కువగా వస్తుండటంతో ప్రభుత్వం అలర్ట్ అయింది. అధికారులను అప్రమత్తం చేసింది. ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, టెస్టులు అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. కరోనా కేసులపై నేడు మధ్యాహ్నం తర్వాత ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించే అవకాశం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించాలని, గుంపులు కట్టకుండా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కరోనా నివారణ చర్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.

# సుదీర్ఘ నిరీక్షణకు తెర..

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ వక్ఫ్ బోర్డు నుంచి మొత్తం 3,503 ఫైళ్లు, 4,050 సర్వే కమిషనర్ నివేదికలు, రెండు అధికారిక గెజిట్ వాల్యూమ్‌లతో పాటు ఇతర కీలక పత్రాలను ఏపీ వక్ఫ్ బోర్డు అధికారులు స్వీకరించారు. ఇదొక చారిత్రక మైలురాయి అని, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు అవసరమైన కీలక ఆధారాలు ఇప్పుడు తమ వద్ద ఉన్నాయని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.
2014లో రాష్ట్ర విభజన సమయంలో వక్ఫ్ చట్టం–1995 నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన రికార్డులు, ఆస్తులు, నిధులు బదిలీ కావాల్సి ఉన్నప్పటికీ, ఆ ప్రక్రియ దశాబ్ద కాలానికి పైగా స్తంభించిపోయింది. కీలక రికార్డులు అందుబాటులో లేకపోవడంతో ఆస్తుల యాజమాన్య హక్కులను నిర్ధారించడం, ఆక్రమణలను నిరోధించడం, న్యాయస్థానాల్లో కేసులను సమర్థవంతంగా వాదించడం ఏపీ వక్ఫ్ బోర్డుకు పెను సవాలుగా మారింది.ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, ఎన్.ఎం.డి. ఫరూక్ అందించిన సహకారంతో పాటు, తాము జరిపిన ఉన్నత స్థాయి చర్చలు ఫలించాయని అబ్దుల్ అజీజ్ వెల్లడించారు. ఈ రికార్డుల లభ్యతతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణను క్రమబద్ధీకరించడం, వివాదాలను వేగంగా పరిష్కరించడం సాధ్యమవుతుందని ఆయన వివరించారు. ఇదే క్రమంలో తెలంగాణ వక్ఫ్ బోర్డు నుంచి ఏపీకి సుమారు రూ. 55 కోట్ల నిధులు రావాల్సి ఉందని, అవి కూడా త్వరలోనే విడుదలవుతాయని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త హెల్త్ స్కీమ్

**మొదటిపేజీ తరువాయి**

మంత్రి దామోదర రాజనర్సింహ ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ అధికారిక పత్రాలతో పాటు, చీజునూ వెబ్ పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులను వారు ఆవిష్కరించారు.ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 4.39 లక్షల మంది ఉద్యోగులు, 3.62 లక్షల మంది పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 17.88 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. వీరికి 114 ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు అపోలో, యశోద, కిమ్స్, కేర్, స్టార్ వంటి 886 ప్రముఖ కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో నగదురహిత (క్యాష్‌లెస్) వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సీజీహెచ్‌ఎస్) ధరలకు అనుగుణంగా 1,816 రకాల మెడికల్, సర్జికల్ ప్యాకేజీలను ఈ పథకంలో పొందుపరిచారు.పథకం నిర్వహణ కోసం ఉద్యోగులు, పెన్షనర్లు తమ ప్రాథమిక వేతనం లేదా పెన్షన్‌లో 1.5 శాతం వాటాను విరాళంగా అందజేస్తారు. అంతే మొత్తాన్ని ప్రభుత్వం కూడా తన వంతుగా జమ చేస్తుంది. నిధుల నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటిస్తూ ప్రభుత్వ, ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులతో కూడిన ఒక ప్రత్యేక ట్రస్ట్ (ఈహెచ్‌సీటీ) ఏర్పాటు చేశారు. లబ్ధిదారులు చీజునూ పోర్టల్ ద్వారా తమ డిజిటల్ హెల్త్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.గత ఆరోగ్య పథకంలోని లోపాలను అధిగమిస్తూ, ఉద్యోగ సంఘాల నుంచి అందిన సూచనల మేరకు ఈ సరికొత్త పథకాన్ని అత్యంత పకడ్బందీగా రూపొందించినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. జూలై మధ్య నాటికి ఈ నగదు రహిత సేవలు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని అధికారులు వెల్లడించారు. ఈ పథకం ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం నుంచి భారీ ఊరటనిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

# న్యాయవాదుల సంక్షేమానికి తెలంగాణ కృషి ప్రశంసనీయం

## రూ.100 కోట్లతో నిధి ఏర్పాటు చేయడం అభినందనీయం -సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ప్రశంసలు

**న్యూఢిల్లీ,జూలై 17: (ప్రజావినికిడి)**న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రశంసించారు. న్యాయవాదుల సంక్షేమ నిధిని రూ.100 కోట్లతో ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌పై విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న న్యాయవాదుల సంక్షేమ పథకాల వివరాలను సీజేఐ ధర్మాసనానికి అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది. కెనరా బ్యాంకులో రూ.100 కోట్ల శాశ్వత కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేశామని, దీనిపై వచ్చే వడ్డీ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపింది. అలాగే 2022 నుంచి 2026 వరకు న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్‌కు అదనంగా రూ.7 కోట్ల నిధులను కేటాయించినట్లు వెల్లడించింది. రాష్ట్రంలో సుమారు 50 వేల మంది న్యాయవాదుల కుటుంబాలకు ఉచిత ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించింది. ప్రతి న్యాయవాది కుటుంబానికి రూ.2లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం అందిస్తున్నామని ప్రభుత్వం పేర్కొంది. అలాగే ప్రమాదవశాత్తు న్యాయవాది మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.10 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఈ బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే పూర్తిగా భరిస్తోందని, దేశంలో న్యాయవాదుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని అఫిడవిట్‌లో పేర్కొంది. కాగా, మహిళా న్యాయవాదులకు కోర్టుల్లో కనీస సదుపాయాలు కల్పించే అంశంపై సమీక్ష నిర్వహించి నివేదిక సమర్పించాలని అడ్వకేట్ జనరల్‌ను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు. మహిళా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన మౌలిక వసతులపై వివరాలు సేకరించాలని సూచించారు. ఈ మేరకు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ నంబర్ 770/2026 విచారణ సందర్భంగా తెలంగాణ న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డి ఈ అఫిడవిట్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల వైద్య అత్యవసరాలు, కుటుంబ భద్రత, ఆర్థిక సహాయానికి తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ నిరంతరం పనిచేస్తోందని అఫిడవిట్‌లో ప్రభుత్వం తెలిపింది. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయనీ వెల్లడించింది.

# రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలి

**మొదటిపేజీ తరువాయి**

చేసి రూ.1,538 కోట్లు ఆదా చేశామని అన్నారు. పలనాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన మెగా రుణమేళా కార్యక్రమానికి (క్రెడిట్ అవుట్ రీచ్) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పలనాడు జిల్లాలో 1,03,246 మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలను అందజేశారు. ఇందులో భాగంగా 15 వేల మంది డ్వాక్రా మహిళలకు,13,355 మంది పారిశ్రామికవేత్తలకు రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ “పారిశ్రామికవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలి. పలనాడు పౌరుషానికి శక్తివంతమైన ఆయుధం ఇస్తున్నాం. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఇలా అర్హులైన వారందరికీ రుణం అందించటమే లక్ష్యం. మహిళా సాధికారతకు ఈ క్రెడిట్ అవుట్ రీచ్ ద్వారా ప్రయోజనాలు చేకూరతాయి. రెండేళ్ల క్రితం రాష్ట్రం అంతా సమస్యల సుడిగుండంలో ఉంది. ఏపీలో ఆర్థిక విధ్వంసం చేశారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఆకాంక్షలు నెరవేరాయి. వీబీజీ రామ్ జీ కింద కేంద్రం నుంచి రూ.7,707 కోట్లు రాష్ట్రానికి వస్తుంది. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ గా మార్చేందుకు కేంద్రం రూ.40 వేల కోట్లు ఆర్థిక సహకారం అందిస్తుంది.ప్రైవేటు పెట్టుబడులతో కలిపి ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తాం.” అని సీఎం వివరించారు.
“మహిళలందరికీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదర్శంగా నిలుస్తున్నారు. 10 లక్షల డ్వాక్రా




సంఘాలు రూ.29 వేల కోట్ల పొదుపుతో దేశంలోనే మేటిగా నిలిచాయి. రుణాల రీ పేమెంట్ లో 99.5 శాతంతో డ్వాక్రా మహిళలు అగ్రస్థానంలో ఉన్నారు. వారందరినీ మహిళా వ్యాపారవేత్తలుగా మార్చేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. బ్యాంకింగ్ లో నిర్మలా సీతా రామన్ చాలా సంస్కరణలు తీసుకొచ్చారు. నష్టాల్లో ఉన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి సమర్థ బ్యాంకింగ్ వ్యవస్థకు దోహదం చేశారు. డిజిటల్ బ్యాంకింగ్ విప్లవం, జన్ ధన్ యోజన ద్వారా కోట్లాది బ్యాంకు ఖాతాలు, జీఎస్టీ శ్లాబ్ లను కుదించి పారదర్శక విధానం తెచ్చారు. వికసిత్ భారత్ 2047కు అనుగుణంగా చాలా సంస్కరణలు కేంద్ర మంత్రి నిర్మల తీసుకొచ్చారు. ఈ తరహా క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమాల్ని 6 జిల్లాల్లో నిర్వహించేందుకు తక్షణమే అంగీకరించారు. త్వరలోనే 3 నెలలకు ఒకటి చొప్పున ఈ తరహా కార్యక్రమాలు చేపడతాం.” అని ముఖ్యమంత్రి అన్నారుదేశంలోని ప్రతి గ్రామంలోనూ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి బ్యాంకులు ఎన్‌పీఏల సమస్యలతో ఇబ్బందుల్లో ఉండేవని, చిన్న వ్యాపారులు అప్పులు దొరక్క నష్టపోయేవారని గుర్తుచేశారు. చిన్న వ్యాపారుల ఆర్థిక కష్టాలను గుర్తించిన ప్రధాని మోదీ.. ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చి బ్యాంకుల ద్వారా వారికి సులభంగా రుణాలు అందేలా పథకాలు తెచ్చారని వివరించారు. నేడు బ్యాంకులు స్వయంగా వ్యాపారుల చెంతకే వచ్చి రుణాలు ఇస్తున్నాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మెగా రుణమేళాలో భాగంగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి రుణ మంజూరు పత్రాలను, చెక్కులను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ అందజేతయూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.42.16 లక్షల విలువైన అంబులెన్స్‌ను పిడుగురాళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి అందించారు. అలాగే నాబార్డు సౌజన్యంతో డీసీసీబీ (ఆఅఅః) కి రూ.25 లక్షల విలువైన 2 మొబైల్ డెమో వ్యాన్లు అందించారు. అలాగే విద్యార్థినులకు రూ.17.80 లక్షల విలువైన 301 సైకిళ్లను పంపిణీ చేశారు. పర్యాటక శాఖకు గ్రామీణ బ్యాంక్ తరపున రూ.14 లక్షల విలువైన 2 బ్యాటరీ వాహనాలను అందించారు. వీటిని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, స్థానిక ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, భాష్యం రామకృష్ణ, పలువురు ఎమ్మెల్యేలు, బ్యాంక్ అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. సభకు ముందు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్టాళ్లను సందర్శించి, నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు

# బీఆర్ఎస్ యువ సంగ్రామ సభకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి నిరాకరిస్తే... గౌరవ హైకోర్టు ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతూ, సదస్సుకు అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. 'కాంగ్రెస్ ఎన్ని అవరోధాలు సృష్టించినా... యువత తరఫున బీఆర్ఎస్ పార్టీ గళం విప్పుతూనే ఉంటుంది. యువతీ యువకులారా.. తరలిరండి.. సరూర్‌నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ మోసాలను ఎండగడదాం. రేవంత్ సర్కార్ మెడలు వంచుదాం. హామీల అమలుకు జంగ్ సైరన్ పూరిద్దాం. ఛలో సరూర్‌నగర్ స్టేడియం. నేటి ఉదయం 10 గంటలకు' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నిక వేళ ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. ముఖ్యంగా యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేయలేదని విమర్శించింది. అందుకోసం జులై 18వ తేదీన సరూర్ నగర్ స్టేడియం వేదికగా యువ సంగ్రామ సదస్సు నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈ సదస్సుకు హాజరుకావాలని యువతకు పిలుపునిచ్చింది. ఈ సదస్సు కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాట్లు చేసింది. అయితే దీనికి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం కోర్టు విచారణ జరిపింది. వాంతి భద్రతల సమస్య తలెత్తుతుందంటూ నిఘా వర్గాల నుంచి నివేదిక అందిందని ప్రభుత్వం తరఫున న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సదస్సు నిర్వహించే ప్రాంతంలో పార్కింగ్ ఏర్పాట్లు లేవని తెలిపారు. దాంతో 17 రోజుల క్రితం ఈ సదస్సు అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటే.. ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ విషయాలను ఆ పార్టీ దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదంటూ ప్రశ్నించింది. దీంతో ఈ సదస్సు నిర్వహణకు షరతులతో కూడిన అనుమతిని హైకోర్టు మంజూరు చేసింది.

# ధరణి అక్రమాలపై సిట్

**మొదటిపేజీ తరువాయి**

గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.గ్రామ పంచాయతీల సొంత ఆదాయం పంచాయతీ ఖాతాలోనే జమ చేయాలనే నిర్ణయానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు, విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు వీలుగా పలు కొత్త పోస్టుల భర్తీకి క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. అలాగే, పఠాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు అవసరమైన భూమిని కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సాంకేతిక కారణాలు, ప్రయాణికులకు మరింత లబ్ది చేకూర్చేలా బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పు ప్రతిపాదనకు కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ క్యాబినెట్ సమావేశంలో గ్రామీణ పల్లెల స్వయంప్రతిపత్తిని బలోపేతం చేసే దిశగా అత్యంత కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం–2018 సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా చట్టంలోని సెక్షన్ 70(3)ను సవరించనున్నారు. ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు పన్నులు, ఇతర వనరుల ద్వారా వచ్చే నిధులు, సొంత ఆదాయంప్రభుత్వ



ట్రెజరీలో జమ అయ్యేవి. దీనివల్ల అత్యవసర గ్రామ వికాస పనులకు నిధులు డ్రా చేయడం సర్పంచులు లేదా స్థానిక అధికారులకు ఆలస్యమయ్యేది. ఈ ఇబ్బందులను తొలగిస్తూ, ఇకపై గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీతో సంబంధం లేకుండా నేరుగా సదరు గ్రామ పంచాయతీ బ్యాంక్ ఖాతాలోనే జమ చేసుకునేలా చట్ట సవరణకు ఆమోదం లభించింది. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరగడానికి వీలవుతుంది. ఈ చట్ట సవరణను తక్షణమే అమలుల్లోకి తీసుకువచ్చేందుకు వీలుగా ప్రభుత్వం త్వరలోనే ప్రత్యేక ఆర్డినెన్స్‌ను జారీ చేయనుంది. ఈ సమావేశంలో దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచాలని క్యాబినెట్ నిర్ణయించింది. మరోవైపు, మంత్రిమండలి నిర్ణయంతో సిట్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. సిట్ ద్వారా భూ రికార్డుల మార్పులు, అక్రమ మ్యుటేషన్లపై విచారణ చేపట్టాలని భావిస్తోంది. ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, దేవాదాయ భూముల లావాదేవీలపైనా ప్రత్యేక దృష్టి సారించనుంది. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అవసరమైతే మాజీ అధికారులు, బాధ్యులకు నోటీసులు జారీ చేయాలని భావిస్తోంది. సాంకేతిక అంశాలపై నిపుణుల సహకారంతో దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించింది. ధరణి ద్వారా జరిగిన భూ వివాదాలన్నింటిపైనా వివరాల సేకరణకు కసరత్తు చేస్తోంది. అక్రమంగా లబ్ది పొందిన వారిపై కేసులు నమోదు చేయాలని నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు, సంబంధిత పత్రాల పరిశీలనను ప్రారంభించాలని తీర్మానించింది. సిట్ ద్వారా ధరణి అక్రమాలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రయత్నాలను ప్రభుత్వం ముమ్మరం చేసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం18 జులై 2026

## పేసా గ్రామ సభ తీర్మానాని పటిష్టంగా అమలు చేయాలి



వాజేడు మండల ఎంపిడిఓ కృపాకర్‌ని కలిసిన గుమ్మడిదొడ్డి ప్రజలు

**వాజేడు,జులై 18,(ప్రజావినికిడి):**
ఏఎన్ఎస్ మండల అధ్యక్షులు మోడెం. నాగరాజు,జిల్లా నాయకులు ఎట్టి. విద్యాసాగర్ తుడుందెబ్బ నాయకులు పాయం.జానకి రమణ గుమ్మడిదొడ్డి పంచాయితీ కి నూతనంగా వచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్(ఎఫ్ఎ)ములుగు నుండి ఇక్కడకు స్థానికేతరులు(గిరిజనేతరులు)రావడాన్ని మండల అధ్యక్షులు మోడెం. నాగరాజు వ్యతిరేకించారు. గుమ్మడిదొడ్డి పంచాయితీ లో ఫీల్డ్ అసిస్టెంట్ కారం చిరంజీవి మరణించడం వలన ఆ స్థానంలో అతని భార్య కారం. జ్యోతి సీనియర్ మెటుగా 6,సంవత్సరాలు గా పనిచేస్తున్నారు. ఇప్పుడు ఆ స్థానంలో ములుగు నుండి నూతన ఫీల్డ్ అసిస్టెంట్ గా గుమ్మడిదొడ్డి రావడం జరిగింది.నూతనంగా వచ్చిన వారిని తొలగించి స్థానికంగా ఉన్న వారికి మాత్రమే ఫీల్డ్ అసిస్టెంట్ ఎఫ్ఎ,పోస్ట్ ఇవ్వాలని గుమ్మడిదొడ్డి గ్రామ ప్రజలు పేసా గ్రామ సభ తీర్మానం పెట్టి స్థానిక ఆదివాసీలను మాత్రమే నియమించాలని ఏక గ్రీవకంగా పేసా గ్రామ సభ తీర్మానం చేశారు.ఏజెన్సీ( గిరిజన)ప్రాంతాలలో" వికసిత్ భారత్ -జీ రామ్ జీ " ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు లలో స్థానికేతరులు(నాన్ లోకల్స్) పనిచేయటానికి వీలులేదు, భారత రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్ మరియు స్థానిక గిరిజన చట్టాల ప్రకారం,ఏజెన్సీ ఏరియా లో క్షేత్రస్తాయి పోస్టులు పూర్తిగా స్థానిక షెడ్యూలు తెగలకు లేదా ఆయా గ్రామాల స్థానిక నివాసితులకు మాత్రమే కేటాయించబడతాయి. స్థానికేతరులను వేరే ప్రాంతం గిరిజనేతరులను ఈ పోస్టులలో నియమించడం చట్ట విరుద్ధం..గిరిజన చట్టాలను గౌరవించి అధికారులు పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కారం సురేందర్, జజ్జరీ, రాజబాబు, తదితరులు పాల్గొన్నారు

## ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ





**వాజేడు,జులై 18, (ప్రజావినికిడి):**ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. క్రాంతి కుమార్ పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకూరు ఉప ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలు, రికార్డుల నిర్వహణ, తల్లి-శిశు ఆరోగ్య సేవలు,వ్యాధి నియంత్రణ కార్యక్రమాలు, గ్రామస్థాయిలో అందిస్తున్న ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఆరోగ్య కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అలాగే జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎచ్ఈఓ,ఎస్ యుఓ, నరసింహారావు, వేణుగోపాలకృష్ణ పిఎచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హిమాయత్ సాగర్ లో గుర్తు తెలియని శవం లభ్యం..






**శంషాబాద్, (ప్రజావినికిడి):** , హిమాయత్ నగర్ లో శవం లభ్యమైన ఘటన ఆర్జిఐఏ పోలీసులు పరిధిలో చోటుచేసుకుంది. ఆర్జిఐఏ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కేంద్రంలోని కొత్వాల్ గూడ హిమాయత్ నగర్ నీటిలో శవం పడి ఉందని సమాచారం రాగానే పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా గుర్తు తెలియని మగ వ్యక్తి శవం నీటిలో తేలుతూ ఉంది.అట్టి వ్యక్తి చేపలు పట్టడానికి వచ్చి ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోయి ఉండవచ్చా, ఇంకా ఏదైనా కారణంగా చనిపోయి ఉండవచ్చా అని పోలీసులు భావిస్తున్నారు. అట్టి గుర్తు తెలియని శవం కు బ్లాక్ పాయింట్,బ్లాక్ అండ్ వైట్ లైన్ టీషర్ట్ ధరించి ఉన్నాడు. ఇట్టి శవాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పప్పు కుక్కర్ పేలి మహిళ మృతి..

### ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో ఘటన



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో విషాద ఘటనచోటుచేసుకుంది.గ్రామానికి చెందిన అవుసలి చంద్రకళ బుధవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఇంట్లో వంట చేస్తుండగా పప్పు కుక్కర్ అకస్మాత్తుగా పేలింది. పేలుడు తీవ్రతకు ఆమెకు తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.భారీ శబ్దం వినిపించడంతో స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని చూడగా,చంద్రకళ నేలపై పడి ఉండగా,పేలుడు ధాటికి ఇంట్లోని వస్తువులు చెల్లాచెదురుగా పడి కనిపించాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి కుక్కర్ పేలడానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

# దిల్ సుఖ్ నగర్ లో మాంగళ్య షాపింగ్ మాల్

# 32వ బ్రాంచ్ ఘనంగా ప్రారంభోత్సవం



**దిల్సుఖ్నగర్,(ప్రజావినికిడి):**
2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది.
ఈ క్రమంలో దిలసుఖ్ నగర్ లో శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు.ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు.రిబ్బన్ కటింగ్ అనంతరం నటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ,
దిలసుఖ్ నగర్ ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది అని అన్నారు.మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ,ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం అని తెలిపారు.
మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి,వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాంఅని పేర్కొన్నారు.
మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత,పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి.ఈ మాల్ ప్రారంభంతో దిలసుఖ్ నగర్ ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా,తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చు.రూ.99 నుంచి ప్రారంభమై రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు,మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది.
ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు.
దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోంది.
ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని డైరెక్టర్స్ కోరారు.

## ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని షాద్‌నగర్ జోన్ క్రైమ్ సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి..






**షాద్ నగర్,(ప్రజావినికిడి):**ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి ఐపీఎస్,(టీజీపీఏ)పోలీస్ అకాడమీలో షాద్‌నగర్ జోన్‌కు సంబంధించిన క్రైమ్ రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో కమిషనర్, గ్రేవ్(యుఐ)కేసులు,(పోక్సో) కేసులు,(ఎస్సీ/ఎస్టీ) కేసులు,పెండింగ్ కేసులు,(పీడీ యాక్ట్) కేసుల పురోగతిని సమగ్రంగా సమీక్షించారు.

**పోలీసు అధికారులకు ముఖ్యమైన సూచనలు చేసిన సిపి తరుణ్ జోషి**

గ్రేవ్(యుఐ)కేసులు మరియు పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సి సి టి ఎన్ ఎస్ అలాగే (ఈ-సాక్షి) అప్లికేషన్‌ను సమర్థవంతంగా వినియోగించి కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి.సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు నిరంతరం అవగాహనకల్పించాలి.ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ పోలీస్-ప్రజల అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలి.ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించినేరాలనియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.ఈసమావేశంలో షాద్‌నగర్ జోన్ డీసీపీ.సిరీష,అడిషనల్ డీసీపీ సాయిక్ జహంగీర్,ఎస్బీ ఏసీపీ హుస్సైనీ నాయుడు,షాద్‌నగర్ ఏసీపీ ఎస్.లక్ష్మీనారాయణ,ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ బి.జేమ్స్ బాబు,సిసిఆర్ బి ఇన్‌స్పెక్టర్ బి.వీరబాబు, షాద్‌నగర్ జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల స్టేషన్ హౌస్ అధికారులు (ఎస్ హెచ్ ఓ లు)పాల్గొన్నారు.

## శంషాబాద్ బాలికల పాఠశాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

### ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే.వై. ప్రణయ్







**శంషాబాద్, (ప్రజావినికిడి): జూలై 17,**
శంషాబాద్ కేంద్రంలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ లోని విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే వై ప్రణయ్ డిమాండ్ చేశారు.
ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శంషాబాద్ జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ ను సందర్శించే విద్యార్థుల తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం కే.వై. ప్రణయ్ మాట్లాడుతూ, పాఠశాల ప్రారంభమై దాదాపు రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు విద్యార్థినులకు యూనిఫామ్‌లు అందజేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అయన అన్నారు.అలాగే పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగా లేదని, బియ్యం నాణ్యత లేకపోవడం వల్ల అన్నం మెత్తగా ఉండి విద్యార్థినులు తినలేకపోతున్నారని తెలిపారు. విద్యార్థులతో భోజనం చేస్తూ చర్చించగా సుమారు 30 శాతం మంది విద్యార్థినులు మధ్యాహ్న భోజనం చేయకుండా ఇంటి నుంచే టిఫిన్ బాక్స్ తెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను మండల విద్యాధికారి (ఎంఈఓ) కి ఫోన్ చేసి వారి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యం కొనసాగిస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడి పాఠశాలలోని మూత్రశాలలను వెంటనే శుభ్రపరచాలని సూచించారు. పరిశుభ్రత లేకపోతే విద్యార్థినులు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయి వర్ధన్, రుద్రాక్ష,బిట్టు, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# బహదూర్ గూడ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగానూ అన్యాయం చేయదు

**భూములు కోల్పోతున్న రైతులకు కాంగ్రెస్ భరోసా.. -రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జల్పల్లి నరేంద్ర**

**కార్పొరేట్ సంస్థల మాటలు నమ్మి మోసపోకండి.. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్**





**శంషాబాద్, (ప్రజావినికిడి): జులై 17,**
బహదూర్ గూడ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగానూ అన్యాయం చేయదని భూములు కోల్పోతున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జల్పల్లి నరేంద్ర భరోసా ఇచ్చారు. కార్పొరేట్ సంస్థల మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ అన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్ గూడ గ్రామంలో ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బుల్లెట్ ట్రైన్,మెట్రో స్టేషన్,బస్ టర్మినల్ కోసం భూసేకరణలో భాగంగా జరుగుతున్న పరిమాణాల దృశ్య బహదూర్ గూడ రైతులు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని అంటూ నిరసన దీక్ష చేపట్టారు. వీరికి మద్దతుగా వివిధ రాజకీయ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. దీనిలో భాగంగా రైతుల ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ గా శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జల్పల్లి నరేందర్, గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, బహదూర్ గూడ రెవిన్యూ పరిధిలో భూములు కోల్పోతున్న రైతులకు అండగా నిలుస్తామని కాంగ్రెస్ పార్టీ భరోసా ఇచ్చింది. ఐదు రోజులుగా ధర్నా చేపట్టిన బహదూర్ గూడ రైతులకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. భూ బకాసురులు కార్పొరేట్ సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలు సూచించారు. కల్లబొల్లి మాటలు చెబుతూ రైతులను పక్కదోవ పట్టిస్తున్న పార్టీ నేతలకు కాంగ్రెస్ పార్టీ తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. ప్రభుత్వంపై రైతులకు వ్యతిరేకం వచ్చేలా వారికి లేనిపోని మాయమాటలు చెప్పి ధర్నాలు చేయించే ప్రయత్నాలు మొదలుపెట్టారని అన్నారు.పది సంవత్సరాల పాలనలో గుర్తురాని రైతులు ఇప్పుడెలా గుర్తుకొస్తున్నారని వారు ప్రశ్నించారు. రైతుల పట్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని, 10 సంవత్సరాలు జిల్లాకు మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి రైతులకు ఏం చేశారో చెప్పాలని అన్నారు. బహదూర్ గూడ భూముల విషయంలో ప్రభుత్వం రైతులకు స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతే భూములు తీసుకుంటారని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు 500 గజాల స్థలం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినప్పటికీ 1000 గజాలు ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ఆందోళన చెందవద్దని రైతులను పక్కదోవ పట్టించే బీఆర్ఎస్ పార్టీని ఎవరు నమ్మే పరిస్థితిలో లేరు కాబట్టే రైతులకు లేనిపోని అపోహలు సృష్టిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బహదూర్ గూడ రైతులకు పట్టాలివ్వడానికి కార్యాచరణ మొదలు పెట్టింది ప్రతీ రైతుకు పట్టాలిచ్చి వారికి విధంగా న్యాయం చేయాలో ప్రభుత్వం తప్పకుండా చేస్తుందన్నారు. రైతులు మభ్యపెట్టే మాయమాటలు నమ్మకూడదని అన్నారు.
నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రతి పేదకు సరైన న్యాయం జరుగుతుంది అందుకు నిదర్శనం ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత విద్యుత్తు,రైతు భరోసా,ఉచిత బస్సు ప్రయాణం ఇలాంటి పథకాలు ఎన్నో ప్రజలకు అందుతున్నాయరాబోయే కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ పార్టీ తూచా తప్పకుండా పాటిస్తుంది రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ధీటుగా 120 సీట్లలో గెలిచి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రతిపక్షాల నాయకులు అనవసరంగా బహదూర్ గూడ రైతులను మలినం చేసి రెచ్చగొట్టడం మానుకోవాలి రైతులకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎలాంటి న్యాయం జరగాలో సముచిత న్యాయం చేసి ప్రజల ప్రయోజనాల కోసం భూసేకరణ చేస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శేఖర్ యాదవ్, జలపల్లి నరేందర్, సంజయ్ యాదవ్,లింగం యాదవ్, నసీరుద్దీన్, కోటేశ్వర్ గౌడ్, తొంట అశోక్, ప్రభాకర్ గౌడ్, ఆంజనేయులు, రవి నాయక్, బిక్షపతి,ప్రేమ్ రాజ్,మల్లేష్, శేఖర్ ముదిరాజ్, రమేష్,రవి నాయక్,మిట్టు, దేవేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 26వ వార్డులో నూతన బోర్ మోటార్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్

**సాంబశివ కాలనీలో పార్కు మరమ్మతుల పనులను పరిశీలించిన చైర్మన్**

**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**
పట్టణంలోని 26వ వార్డు ఆర్ఆర్ మోటార్స్ గల్లీలో ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించే ఉద్దేశ్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్ మోటార్‌ను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వార్డు కౌన్సిలర్ ఎస్పి.శివతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానికులు చైర్మన్‌కు కృతజ్ఞతలుతెలిపారు.అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ తో కలిసి సాంబశివ కాలనీలో కొనసాగుతున్న పార్కు మరమ్మతుల పనులను పరిశీలించారు.పార్కును ప్రజలకు అనుకూలంగా తీర్చిదిద్దేలా పనులను నాణ్యతతో,వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా స్థానిక 26వ వార్డు కౌన్సిలర్ ఎస్పీ శివ కాలనీలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ,రహదారులు,వీధి దీపాలు తదితర పలు సమస్యలను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ దృష్టికి తీసుకువచ్చారు.సమస్యలను పరిశీలించిన చైర్మన్ వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన మౌలిక



సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పిలుపు..

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని,ఆ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా శనివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని షాద్‌నగర్ బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు.
ఎన్నికల సమయంలో ఏటా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులు, విద్యార్థులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో 2 లక్షల 32 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు దాదాపు 10 లక్షల ప్రైవేటు ఉద్యోగాల కల్పనకు చర్యలు చేపట్టామని తెలిపారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందనే విషయంపై కూడా స్పష్టత ఇవ్వలేకపోతోందని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాయమాటలతో యువతను, విద్యార్థులను ఆకర్షించి అధికారంలోకి వచ్చారని,ఇప్పుడు అదే యువతను రోడ్డుపై నిలబెట్టారని మండిపడ్డారు.నిరుద్యోగులపై లాఠీచార్జీలు చేయించడం తప్ప వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎలాంటి చిత్తశుద్ధి చూపడం లేదని అన్నారు.నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన




అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే యువ సంగ్రామ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సభతో కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందని,నిరుద్యోగుల ఆవేదనే ఈ ప్రభుత్వ పతనానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విమర్శలు రాజకీయ దురుద్దేశంతోకూడుకున్నవేనని,కాళేశ్వరం తెలంగాణకు శ్రీరామరక్ష లాంటి ప్రాజెక్టు అని ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.రాష్ట్రంలోని నిరుద్యోగులు,విద్యార్థులు,యువత పెద్ద ఎత్తున శనివారం జరిగే యువ సంగ్రామ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పెద్దపల్లి జిల్లా ఇంచార్జీగా డాక్టర్ పాముల రమణ



**పెద్దపల్లి,(ప్రజా వినికిడి):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్‌యువజన సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్లో నిర్వహించనున్న రాష్ట్రఆవిర్భావ సభను విజయవంతం చేసే లక్ష్యంతో రాష్ట్ర కమిటీ జిల్లాఇన్చార్జిలను నియమించింది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా ఇంచార్జిగా డాక్టర్ పాముల రమణను నియమించినట్లు రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ ఆవిలయ్య, వ్యవస్థాపకులు జేబీరాజు,ప్రధాన కార్యదర్శి నాగరాజు సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర ఆవిర్భావ సభ ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు అనుభవజ్ఞులైన నాయకులకు బాధ్యతలుఅప్పగిస్తున్నామని పేర్కొన్నారు. నియామకంపై పాముల రమణ స్పందిస్తూ,రాష్ట్ర కమిటీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలుతెలిపారు.రాష్ట్ర ఆవిర్భావ సభను విజయవంతం చేసేందుకు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,కార్యకర్తలతో సమన్వయంగా పనిచేస్తూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని అన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాల ప్రచారం,సంఘం బలోపేతం కోసం గత అనేక సంవత్సరాలుగాసేవలందిస్తున్న పాముల రమణను పెద్దపల్లి జిల్లా ఇన్చార్జిగా నియమించడంపై సంఘం నాయకులు,కార్యకర్తలు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్లో జరగనున్న రాష్ట్ర ఆవిర్భావ సభను విజయవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా కట్కూరి కోటేష్ గౌడ్



**శంషాబాద్, (ప్రజావినికిడి ):జులై 17,**



మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం శంషాబాద్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కట్కూరి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించినదుకు అన్ని గ్రామాల సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో సర్పంచ్ లకు ఎలాంటి బాధలు కానీ,కష్టాలు కానీ వచ్చినప్పుడు అధ్యక్షుడిగా ముందుండి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డం శేఖర్ యాదవ్,రవి నాయక్,పొగాకు గోపాల్,బిక్షపతి, రవి నాయక్, లక్ష్మీ లింగం, ఆంజనేయులు, బిక్షపతి రెడ్డి, ఇందిరమ్మ, అన్ని పార్టీల గ్రామా సర్పంచ్ లు,తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ పట్టణంలో తెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణ, మహనీయుల విగ్రహాల ఆవిష్కరణలను విజయ వంతం చేయండి

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ ఎంపీడీవో కార్యాలయం ఆవరణ లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన ఆదివారం రోజు న ఉదయం 9 గంటలకు జరిగే తెలగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం చేయాలి అని తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి అన్నారుఈ సందర్భంగా షాద్ నగర్ తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో




ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమ కారుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణ ను,మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ ను విజయ వంతం చేయండి చేయాలి అని వెంకట్ రాంరెడ్డి పిలుపునిచ్చారుఈ కార్యక్రమం కు అన్ని పార్టీల కు చెందిన తెలంగాణ ఉద్యమకారు లు,విద్య వంతులు, మేధావులు, తెలంగాణ వాదులు,విద్యార్థులు,అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ శ్రీనివాస్ రెడ్డి,నేతలు ఆర్ల యాదయ్య యాదవ్,రవి కుమార్ గౌడ్,గాదె సుధాకర్,మేకలవెంకటేష్,తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ కో కన్వీనర్ జాంగారి రవి,నేతలు కుడుముల మల్లేష్,సునీల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## యువ సంగ్రామ సభను విజయవంతం చేయాలి..

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పిలుపు..**

**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూలై 18న ఉదయం 10 గంటలకు సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న యువ సంగ్రామ సభను విజయవంతం చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని డివిజన్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్



అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, ఉద్యోగార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.యువతకు ఇచ్చిన ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.యువత భవిష్యత్తు కోసం నిర్వహిస్తున్న ఈ సభకు ప్రతి ఒక్కరూ హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేయాలని సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మంథనిలో న్యాక్ స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్...

## భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు

## సీఎం రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు

**హైదరాబాద్,జూలై17((ప్రజావినికిడి):** పెద్దపల్లి జిల్లా మంథనిలో నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ కేంద్ర భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్మాణ రంగానికి అవసరమైన అత్యుత్తమ మానవ వనరుల్ని తీర్చిదిద్దడంలో ఈ



కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను యువత అందిపుచ్చుకునేలా అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ ఇక్కడ లభించనుంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సుల ద్వారా శిక్షణార్థులకు స్వయం ఉపాధితో పాటు ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక న్యాక్ సెంటర్ ను మంథనికి కేటాయించడంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్మాణ రంగంలో ఉత్తర తెలంగాణ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణను అందించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా ఈ కేంద్రం వారధిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

------

# మీడియా అకాడమిలో డిజిటల్ ఆర్కైవ్స్

## మనసు ఫౌండేషన్ ప్రతినిధులతో ఛైర్మన్ చర్చలు



**హైదరాబాద్,జూలై1(ప్రజావినికిడి):** తెలంగాణ మీడియా అకాడమి చేపడుతున్న డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడానికి శుక్రవారం మనసు ఫౌండేషన్ ప్రతినిధి బృందంతో తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చర్చలు జరిపారు. తెలంగాణ మీడియా అకాడమి పాత తెలుగు, ఆంగ్ల, ఉర్దూ వార్తాపత్రికలను డిజిటలైజ్ చేసి జర్నలిస్టులు, పరిశోధకులు, విద్యార్థులు, ఇతర ఆసక్తిగల వారికి లక్షలాది పేజీల సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణకు సంబంధించిన సుమారు 8 లక్షల పేజీలు డిజిటల్ ఆర్కైవ్లో నిక్షిప్తమై ఉన్నాయి. ఈ విలువైన సమాచారాన్ని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ ఆర్కైవ్స్ను మరింత అభివృద్ధి చేయడం, సమాచార శోధనను సులభతరం చేయడం వంటి అంశాలపై మనసు ఫౌండేషన్ ప్రతినిధులతో విస్తృతంగా చర్చలు జరిగాయి. సమావేశంలో మనసు ఫౌండేషన్ ఛైర్మన్ రాయుడు, సభ్యులు చంద్రమౌళి, దాము బాలాజీ, వి. శేషతలపతి సాయి, ఎ.వి. రమణమూర్తి, జగన్ పాల్గొన్నారు. తెలంగాణ మీడియా అకాడమి తరపున కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణచందర్ రావు, అకాడమి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సందర్భంగా మనసు ఫౌండేషన్ దాదాపు 28 లక్షల పేజీల చారిత్రక వార్తాపత్రికలు, పుస్తకాలు, గెజెట్లు, మ్యాగజైన్లు, ఇతర విలువైన పత్రాలను డిజిటలైజ్ చేసి భద్రపరిచిన విశిష్ట సేవలను తెలంగాణ మీడియా అకాడమి అభినందించింది. భవిష్యత్ తరాలకు చారిత్రక సమాచారాన్ని అందుబాటులో ఉంచేందుకు ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో డిజిటలైజేషన్ ప్రక్రియలో కాపీరైట్ నిబంధనలను పాటించడం, సంబంధిత అధికారుల అనుమతులు పొందడం, అరుదైన పుస్తకాలు, వార్తాపత్రికలు, గెజెట్లు, మోనోగ్రాఫ్లు, ఇతర చారిత్రక పత్రాలను డిజిటల్ రూపంలో భద్రపరచడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే డిజిటల్ ఆర్కైవ్స్ను మరింత విస్తరించే దిశగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం, డిజిటలైజ్ చేసిన పత్రాలకు సమగ్ర ఇండెక్సింగ్, డాక్యుమెంటేషన్ నిర్వహించడం, ప్రత్యేక డిజిటల్ ఆర్కైవ్స్ వెబ్సైట్ను అభివృద్ధి చేయడం, డేటా భద్రత కోసం ప్రత్యామ్నాయ కాపీలను భద్రపరచడం, జాతీయ స్థాయి సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఉత్తమ విధానాలను అనుసరించడం వంటి అంశాలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో నాగుళ్లపల్లి వెంకటేశ్వరరావు, అకాడమి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలో నేడు,రేపు బార్లు...బార్లా

## ఫిఫా కప్ అభిమానుల కోసం సర్కార్ నిర్ణయం

**హైదరబాద్,జూలై17(ప్రజావినికిడి)::** ప్రపంచవ్యాప్తంగా ఫుట్బాల్ ప్రేమికుల కోసం తెలంగాణ ప్రభుత్వం బార్లు బార్లా తెరవాలని నిర్ణయించింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. జులై 18, 19 తేదీల్లో రాత్రి తెల్లవారుజామున 4:30 గంటల వరకు మద్యం విక్రయాలు జరుపుకోవచ్చు. అలాగే, జూలై 19న జరిగే గ్రాండ్గ ÷నైల్ మ్యాచ్ వీక్షణ కోసం 19-20 మధ్య తెల్లవారుజామున 3:00 గంటల వరకు బార్లను తెరిచి ఉంచేందుకు అనుమతినిచ్చారు. ఈ ప్రత్యేక వెసులుబాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలోని లైసెన్స్ పొందిన బార్లు, క్లబ్బులు, ÷ఆ1, ÷ఆ2 (టూరిజం బార్లు, మైక్రోబ్రూవరీలకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫుట్బాల్ ప్రేమికులపేఉ ఎంతగానో అలరిస్తున్న ఫిఫా వరల్డ్ కప్ ముగింపు దశకు చేరుకుంది. ఈనెల 19న స్పెయిన్, అర్జెంటీనా టైటిల్ కోసం తలపడనున్నాయి. అలానే జులై 18న మూడో స్థానం కోసం ఫ్రాన్స్, ఇంగ్లండ్ పోటీ పడనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం క్రీడా అభిమానులకు, నగరవాసులకు తీపి కబురు అందించింది. జూలై 18, 19 తేదీల్లో జరిగే అత్యంత కీలకమైన మ్యాచ్ల వీక్షణ కోసం హైదరాబాద్ గ్రేటర్ పరిధిలో బార్ల పనివేళలను పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆశ్రమం ముసుగులో గంజాయి సాగు

## టాస్క్ఫోర్స్ దాడిలో బండారం బట్టబయలు

**వికారాబాద్,జూలై17(ప్రజావినికిడి):** ఓ స్వామీజీ ఆశ్రమంలో గంజాయి సాగు చేయడం కలకలం రేపింది. ఆధ్యాత్మిక కేంద్రం ముసుగులో మత్తు పదార్థాల దందా చేస్తున్న ఆ స్వామీజీ గుట్టును పోలీసులు రట్టు చేశారు. యాలాల మండలం గోవిందరావుపేట శివారులోని ఆశ్రమంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో టాస్క్ఫోర్స్ సీఐ అన్వర్ పాషా టీమ్.. ఆశ్రమంపై నిఘా పెట్టి శుక్రవారం ఒక్కసారిగా ఆకస్మిక దాడులు నిర్వహించింది. అక్కడ గంజాయి మొక్కలు సాగు చేస్తుండటాన్ని గుర్తించింది. ఈ దాడుల్లో 25 గంజాయి మొక్కలతో పాటు పెద్ద మొత్తంలో ఎండు గంజాయినీ పోలీసులు గుర్తించారు. అనంతరం ఎక్సైజ్ ఎస్సై నిజాముద్దీన్, యాలాల ఎస్సై విఠల్ రెడ్డి, రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్వామీజీ కాకుండా గంజాయి సాగు వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో విచారణ చేస్తున్నారు. కాగా, ఈ తనిఖీల్లో రూరల్, టౌన్ సీఐలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పరమేశ్వర్ పాల్గొన్నారు. మరోవైపు, స్వామీజీ నిజస్వరూపం బయటపడడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రోజులు భక్తితో అక్కడికి వెళ్లామని, ఇలాంటి దొంగ స్వాములపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఈనెల 19న తెలంగాణ అమరవీరుల స్థూపం, మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

## తెలంగాణ ఉద్యమకారులుప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి -టీజేఏసీ ఛైర్మన్ మూలె జనార్ధన్





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 19వ తేదీ ఆదివారం ఉదయం 9:30 గంటలకు తెలంగాణ అమరవీరుల స్థూపం, మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేఏసీ) షాద్నగర్ తాలూకా కమిటీ వెల్లడించింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు టీజేఏసీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా టీజేఏసీ ఛైర్మన్ మూలె జనార్ధన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను భావితరాలకు చాటిచెప్పే చిరస్మరణీయ చిహ్నంగా ఈ అమరవీరుల స్థూపం నిలుస్తుందని అన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమానికి, సమాజాభివృద్ధికి విశేష సేవలందించిన మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కూడా చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర జేఏసీ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కోదండరాం,
విద్యా పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ హరగోపాల్, రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్పర్సన్ శ్రీమతి వెన్నెల గద్దర్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీమతి శంకరమ్మ, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే ఎల్గనమోని అంజయ్య యాదవ్, భీశ్వ కిష్టయ్య, చౌలపల్లి ప్రతాప్రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.
తెలంగాణ ఉద్యమకారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, విద్యావంతులు, మేధావులు, తెలంగాణవాదులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏమ్.జనార్ధన్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో టీజేఏసీ వైస్ ఛైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, గ్రంథాలయ కమిటీ వైస్ ఛైర్మన్, జేఏసీ కన్వీనర్ నక్క బాల్రాజ్ యాదవ్, ట్రెజరర్ గోర్ల రాము, మందారంనరసింహులు, భీశ్వకృష్ణయ్య, అర్జునప్ప, వ ఋన్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మహ్మద్ అలీ ఖాన్ బాబర్, ఆదివాసీ గిరిజన రాష్ట్ర నాయకులు పి. రఘునాయక్, బాదేపల్లి సిద్ధార్థ, జాంగారి రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల స్పెషల్ డ్రైవ్

## కల్తీనెయ్యి స్వాధీనం చేసుకున్న అధికారులు -కమిషనర్ సంగీత సత్యనారాయణ వెల్లడి

**హైదరాబాద్,జూలై 17: (ప్రజావినికిడి):**
రాష్ట్రంలో కల్తీ నెయ్యి తయారీ, విక్రయాలపై ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ ఉక్కుపాదం మోపింది. నెయ్యిలో పామాయిల్, వనస్పతి వంటి ఇతర పదార్థాలు, కొవ్వులు కలుపుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా జూలై 14, 15 తేదీల్లో పోలీసుల సమన్వయంతో విస్తృత తనిఖీలు నిర్వహించామని ఫుడ్ సేఫ్టీ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యానారాయణ తెలిపారు. కొన్ని లైసెన్స్ పొందిన సంస్థలు తయారు చేసిన నెయ్యిలో ఇతర కొవ్వులు కలిపినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించగా, మరికొన్ని సంస్థలు ఎలాంటి లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేకుండానే నెయ్యి తయారీ, విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు గుర్తించారు. సంబంధిత సంస్థల నుంచి నెయ్యి నమూనాలు సేకరించి టెస్టింగ్ కోసం పంపించామని, పరీక్షల ఫలితాల ఆధారంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ఫుడ్ ప్రొడక్ట్స్ స్టాండర్డ్స్ అండ్



ఫుడ్ అడిటివ్స్) రెగ్యులేషన్స్ ప్రకారం నెయ్యిలో 99.5 శాతం పాల కొవ్వు ఉండాలి. తేమ శాతం 0.5 శాతానికి మించకూడదు. నెయ్యిలో పామాయిల్, వనస్పతి వంటి వృక్షజన్య కొవ్వులను కలపడం ఫుడ్ సేఫ్టీ అండ్
స్టాండర్డ్స్ చట్టం?2006 ప్రకారం నిషేధం అని ఆమె వివరించారు. ల్గ÷దరాబాద్ క్యూర్ ప్రాంతంలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్లో 14 సంస్థల్లో తనిఖీలు చేపట్టారు. 15 నెయ్యి సాంపిల్స్ను సేకరించారు. వినియోగానికి పనికిరాదని గుర్తించిన 60 కిలోల నెయ్యి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. 850 కిలోల అనుమానాస్పద కల్తీ నెయ్యి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులను ప్రయోగశాల నివేదికలు వచ్చే వరకు భద్రపరిచి, నివేదికల్లో కల్తీ నిర్ధారణైతే సంబంధిత ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సంగీత సత్యానారాయణ స్పష్టం చేశారు. వివిధ జిల్లాల్లో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 65 సంస్థలను ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లను పరిశీలించారు. మొత్తం 91 నెయ్యి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు. నిబంధనలు ఉల్లంఘించిన 5 సంస్థలకు నోటీసులు జారీ చేశారు. ÷నియోగదారులు లైసెన్స్ ఉన్న, విశ్వసనీయ సంస్థల నుంచే నెయ్యి కొనుగోలు చేయాలని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సంగీత సత్యానారాయణ సూచించారు. కొనుగోలు చేసే ముందు ఈ÷ూంఎ లైసెన్స్ నంబర్, మాన్యుఫాక్చరింగ్ లేబుల్ను తప్పనిసరిగా పరిశీలించాలని పేర్కొన్నారు. కొనుగోలు బిల్లులను భద్రంగా ఉంచుకోవాలని, కల్తీ ఆహార పదార్థాలు లేదా లైసెన్స్ లేకుండా విక్రయాలు జరుగుతున్నట్లు అనుమానం ఉంటే వెంటనే ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్కు ఫిర్యాదు చేయాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# దేవాదాయ శాఖలో 191 మందికి ఉద్యోగ నియామక పత్రాలు

## రవీంద్రభారతి వేదికగా మయంత్రి కొండా అందచేత

**హైదరాబాద్,జూలై 17: (ప్రజావినికిడి):**
దేవాలయం అనేది భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వైదిక విజ్ఞానానికి, ధర్మ పరిరక్షణకు కేంద్రంగా నిలిచే పవిత్ర క్షేత్రమని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అలాంటి దేవాలయాల వైభవాన్ని పరిరక్షించే బాధ్యతను నిర్వర్తించే అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, వాయిద్య కళాకారులు, దేవాలయ వంట సిబ్బంది సేవలు అత్యంత పవిత్రమైనవని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఎంతో అదృష్టం చేసుకుంటేగానీ దేవుని సేవలో తరించే భాగ్యం దక్కదని మంత్రి సురేఖ అన్నారు. శుక్రవారం హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో 191 మంది మతపరమైన ఉద్యోగుల నియామక ఉత్తర్వుల అందజేత కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించిన పలువురికి నియామక పత్రాలు అందజేశారు. వీరిలో రాష్ట్రవ్యాప్తంగా 47 ఆలయాలకు ఎంపికైన అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, మృదంగం, డోలు, సన్నాయి, శృతి, తాళం తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులున్నారు. 191 మంది ఉద్యోగుల నియామకం చేపట్టడం తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవింద హరి, స్టేట్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ డైరక్టర్ విజయ రాఘవాచార్యులు, దేవాదాయశాఖ ఆర్జెసి రామకృష్ణారావు, డిసి కృష్ణప్రసాద్, ఎడిసి లు శ్రీనివాస్, జ్యోతి, ఎసి రామాల సునీత, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఛైర్మన్ బసవరాజు శ్రీనివాస్, డాక్టర్ ఆర్. శ్రీరామ ఘనాపాటి, కేంద్రమాజీ మంత్రి డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు నాణ్యమైన సేవలు అందించడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఆలయాల్లో ఖాళీగా ఉన్న మతపరమైన పోస్టులను భర్తీ చేయడం ద్వారా నిత్యకైంకర్యాలు, వేదపారాయణాలు, ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలు మరింత క్రమబద్ధంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని స్పష్టం చేశారు. అర్చకుల దేవతారాధన, వేదపండితుల వేద పారాయణం, పరిచారకుల నిత్య కైంకర్య సేవలు, ఆధ్యాత్మికశోభను పెంపొందించే మృదంగ వాయిద్య కళాకారులు, దైవానికి నైవేద్యం, భక్తులకు ప్రసాదాన్ని సిద్ధంచేసే వంటవారు తదితర ఉద్యోగులంతా నిష్ఠతో వుంటేనే దేవాలయాల వైభవం, పవిత్రత, ప్రతిష్ఠలు మరింత ఇనుమడిస్తాయని మంత్రి సురేఖ పేర్కొన్నారు. దేవాలయ ఉద్యోగమంటే ఉపాధి లేదా ఉద్యోగంగా భావించకుండా భగవంతుని సేవ చేసే అరుదైన అవకాశం, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే గొప్ప బాధ్యత అని మీరు భావించాలి. ఈ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వర్తించి భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టాలని మంత్రి సురేఖ నియామక ఉత్తర్వులందుకున్న ఉద్యోగులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయా దేవాలయాలకు ప్రత్యేకంగా భావించే రోజుల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, పురాణ ప్రవచనాలు చెప్పే విధంగా త్వరలో ఉత్తర్వులిస్తామని మంత్రి సురేఖ ప్రకటించారు. త్వరలో ఆయా గుళ్ళలో పనిచేసే అన్ని విభాగాల ఉద్యోగస్తులకు పనితీరును బట్టి అవార్డులు ఇస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇప్పటికే సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను వైభవోపేతంగా నిర్వహించిందని, రాబోయే రోజులు గోదావరి, కృష్ణ నదీ పుష్కరాలను అదే స్థాయిలో నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. గిరిజన జాతరగా ఖ్యాతిగాంచిన మేడారం సమ్మక్క సారక్క జాతర ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన విషయాన్ని గుర్తు చేశారు. ÷ూష్ట్రంలో ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో వరుణయాగం నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. ఈ యాగాల ద్వారా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయా దేవాలయాల్లో పూజలు చేయాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి సురేఖని దేవాదాయ ఉద్యోగులు గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# హాట్‌హాట్‌గా సాగనున్న పార్లమెంట్ !

**జూలై 17: (ప్రజావినికిడి):** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు సమయం ఆసన్నమైంది. ఈ సమావేవాలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకోబోతున్నాయి. ఈ క్రమంలో ఎవవరి వ్యూహాల్లో వారు ఉన్నారు. విపక్ష పార్టీలు కూడా తగిన వ్యూహాలతో సిద్ధం అవుతున్నారు. అధికార పార్టీ వేసే ఎత్తుగడలకు ధీటుగా నిలవాలని ఇండియా కూటిమి సన్నద్ధం అవుతోంది. సోమవారం నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత జరుగుతున్న సమావేశాలు కాబట్టి ఈసారి హాట్‌హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు కాంగ్రెస్ వ్యూహం సిద్ధం చేసింది. అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, విద్యా వ్యవస్థలో అవ్యవస్థలు, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు వంటి కీలక అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని నిర్ణయించింది. అలాగే నియోజక వర్గాల పునర్విభజన, మంత్రులు-ముఖ్యమంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. డీలిమిటేషన్‌పై అఖిలపక్ష భేటీ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అధికార ఎన్‌డిఎ పెద్దగా పట్టించుకోవడం లేదు. గత పార్లమెంట్ సమావేశాలకు ముందు కూడా ఇలాంటి డిమాండ్ వచ్చింది. అయినా కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. పార్లమెంటులో చర్చించే ముందు అఖిలపక్షంతో చర్చించడం ఆనవాయితీ ఉండేది. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దానిని తుంగలో తొక్కారు. అఖిలపక్షాలు ఏర్పాటు చేయడం, చర్చించడం మోడీకి పెద్దగా ఇష్టం ఉండదని గత 12 ఏళ్లుగా చూస్తున్నాం. ఇకపోతే జూలై 20 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమై వ్యూహాన్ని ఖరారు చేసుకుంది. రామ మందిర విరాళాల దుర్వినియోగం, ప్రశ్నాపత్రాల లీకులు, విద్యా వ్యవస్థలో క్షీణత, రాజ్యాంగ సంస్థల బలహీనత, రాజకీయ పార్టీల విభజన, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు, ఎథనాల్ మిశ్రమ ఇంధన విధానం, అటవీ నరికివేత, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల హక్కులపై దాడులు వంటి అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జునఖర్గే తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా డీలిమిటేషన్ బిల్లును మళ్లీ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్.. ఆరోపించారు. ఏప్రిల్ 17న ప్రభుత్వం రెండు మూడవ వంతు మెజారిటీ సాధించడంలో విఫలమైందని, ఇప్పుడు మరోసారి అదే బిల్లును తీసుకురావాలని చూస్తోందన్నారు. డీలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్ గతంలో ఎలా వ్యతిరేకించిందో ఇప్పటికీ అదే వైఖరి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే 30 రోజుల పాటు జైలులో ఉన్న మంత్రులు, ముఖ్యమంత్రులను పదవి నుంచి తొలగించే రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీవ్రంగా



వ్యతిరేకిస్తామని వెల్లడించారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్ అంశంపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ జేపీసీపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు జైరాం రమేష్ తెలిపారు. అలాగే వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు, ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు, జాతీయ ఆహార భద్రత చట్టం-2013 సవరణలు వంటి బిల్లులను కూడా కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం తీసుకురానున్న శాసనసభ్య కార్యక్రమాల్లో కాంగ్రెస్ మద్దతు ఇవ్వగల బిల్లు ఏదీ కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్‌ను ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య ఆధారంగానే అమలు చేస్తే కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని జైరాం రమేష్ స్పష్టం చేశారు. అమిత్ షా రాజకీయ పార్టీలను చీల్చి రెండు మూడవ వంతు మెజారిటీ సాధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన ఆయన.. అది రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి అవమానమని విమర్శించారు. అయితే బీజేపీకి లోక్‌సభలో రెండు మూడవ వంతు మెజారిటీ సాధ్యం కాదని

ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు ఇండియా కూటమి సోమవారం వ్యూహ సమావేశం నిర్వహించనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఆదివారం అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశమై వర్షాకాల సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై చర్చించనుంది. జూలై 20 నుంచి ప్రారంభ మయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13 వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులతో పాటు పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మరోవైపు నీట్ ప్రశ్నాపత్రాల లీక్, రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెరుగుతున్న చమురు ధరలు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. కేంద్రం కూడా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా వ్యవహరిస్తోంది. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నా, వాటిని పెద్దగా పట్టించుకోవడం లేదు. వాటిపై చర్చించి నిర్ణయం తీసుకునే చొరవ కూడా తీసుకోవడం లేదు. మొత్తంగా ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు ప్రవేశ పెడితే ఎలా నెగ్గుకు వస్తారన్నదే ఆసక్తిగా మారింది. మహిళా బిల్లును కలిపే పెడతారా అన్నది తెలియదు. అఖిలపక్షంలో చర్చించేందుకు ఎందుకనో మోడీ ఇష్టపడడం లేదని తెలుస్తోంది. అదేదో పార్లమెంటులోనే చర్చించాలన్నది ఆయన వ్యూహంగా ఉన్నట్లు అర్థం అవుతోంది.

## కొల్లేరులో కాలుష్యంపై సుప్రీంకోర్టు కమిటీ ఆగ్రహం



**ఏలూరు,జూలై 17: (ప్రజావినికిడి):** కొల్లేరులో కాలుష్యం పెరగడంపై సుప్రీంకోర్టు కమిటీ ఆగ్రహం వ్యక్తంచేసింది. కొల్లేరు లేక్ ప్రొటెక్షన్ కేసులో కలెక్టర్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. అక్రమ చేపల చెరువుల ధ్వంసానికి అటవీశాఖకు సహకరించాలని కలెక్టర్‌ను ఆదేశించింది. స్థానిక యంత్రాంగం సహకరించడం లేదని, కూల్చివేతలకు అడ్డు తగులుతున్నారని అటవీ పర్యావరణశాఖ.. కమిటీకి ఫిర్యాదు చేసింది. తక్షణమే రంగంలోకి దిగాలని ఏలూరు జిల్లా కలెక్టర్‌ను ఈ మేరకు కేంద్ర సాధికార కమిటీ ఆదేశించింది. మరోవైపు పక్షుల మనుగడ ప్రమాదంలో పడటంపై పిటిషనర్ ఆందోళన వ్యక్తంచేశారు. దీంతో కొల్లేరు సరస్సు కలుషితంపై సమగ్ర వివరణ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వాన్ని కమిటీ ఆదేశించింది. అక్రమ చెరువులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంపై కమిటీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కూల్చివేతల పురోగతితో పాటు కాలుష్య నివారణ చర్యలపై నివేదిక సమర్పించాలని పేర్కొంది.

## మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు మంచినీరు

### మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు నిర్ణయం



**హైదరాబాద్,జూలై 17: (ప్రజావినికిడి):**
హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మల్లన్నసాగర్ జలాశయం నుంచి రోజుకు అదనంగా 25,30 మిలియన్ గ్యాలన్ల (ఎంజీడీలు) నీటిని తరలించాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు నిర్ణయించింది. సింగూర్, మంజీర జలాశయాల్లో నీటి నిల్వలు వేగంగా తగ్గుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపడుతోంది. మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా మల్లన్నసాగర్ నీటిని హైదరాబాద్‌కు మళ్లించేందుకు సుమారు 4 కిలోమీటర్ల కొత్త పైప్‌లైన్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు లభించాయి. ఈ పనులను 50 నుంచి 60 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశిరచారు. వర్షాభావ పరిస్థితులు కొనసాగినా నగరంలో తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ జల వనరులను వినియోగించేందుకు జలమండలి కార్యాచరణ చేపట్టింది. అలాగే నగరానికి అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, రోజువారీ అవసరాలు, భవిష్యత్ డిమాండ్‌పై సమగ్ర అంచనా వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## పిల్లలను బావిలోకి తోసి తల్లి ఆత్మహత్య

**రంగారెడ్డి,జూలై 17: (ప్రజావినికిడి):**ంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. శంకర్‌పల్లి మండలం కొత్తపల్లిలో ఇద్దరు పిల్లలను బావిలో తోసి, తల్లి ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా తాండూర్‌కు చెందిన వసంత (35), సుధాకర్ దంపతులు కొత్తపల్లికి వచ్చి స్థిరపడ్డారు. వీరికి ఇద్దరు పిల్లలు. కూతురు (15), కొడుకు (10) ఉన్నారు. అయితే భార్యాభర్తల మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం రాత్రి గొడవ జరగడంతో ఇద్దరు పిల్లలను తీసుకుని వసంత బయటకు వచ్చేసింది.అనంతరం ఊరి చివర ఉన్న బావిలో ఇద్దరు పిల్లలను తోసేసింది. అనంతరం తాను బావిలో దూకి బలవన్మరణానికి పాల్పడింది. అయితే బావిలో తోసినప్పుడు బాలుడు చెట్టు కొమ్మకు చిక్కుకోవడంతో ప్రాణాలతో బయటపడినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బిల్లుల పాస్ కోసం బిజెపి వ్యూహం

### విపక్ష పార్టీలను బుట్టలో వేసుకునే యత్నం -ఈసారి రాజ్యాంగ సవరణ వీగిపోతే బిజెపి పరవు పోయినట్లే

**న్యూఢిల్లీ,జూలై 17: (ప్రజావినికిడి):**
గత పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులు వీగిపోవడంతో బిజెపి మరింత పట్టుదలగా అడుగులు వేస్తోంది. బిల్లులు ఆమోదింపచేసుకోవడానికి ఇదే సమయమని కమలనాథులు భావిస్తున్నారు. అయితే చర్చల ద్వారా ఏకాభిప్రాయం సాధించేందుకు మాత్రం ఆ పార్టీ ముందుకు రావడం లేదు. గత సెషన్‌లో బిజెపి వ్యూహాత్మకంగా ఉందని అంతా భావించారు. కానీ ఓటింగ్ సమయంలో దానికి వ్యూహం లేదని తేలిపోయింది. ప్రతిపక్ష పార్టీలే ఓ రకంగా వ్యూహాత్మకంగా నిలిచి తమ పట్టును నిలబెట్టుకున్నాయి. దీంతో రాజ్యాంగ సవరణ బిల్లులు బలం లేకపోవడంతో వీగిపో యాయి. ఇప్పుడు మరోమారు ప్రయత్నంలో బిజెపి వ్యూహం ఫలిస్తుందా లేదా అన్న చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో లోక్‌సభ సీట్లను 2011 జనాభా లెక్కల ఆధారంగానే పెంచడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ నెగ్గించుకోవాలన్న పట్టుదలతో భాజపా నాయకత్వం పనిచేస్తోంది. 2/3వ వంతు ఆధిక్యం లేకపోవడంతో బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లు వీగిపోవడం అధికారపక్షానికి ఇబ్బందికరంగా పరిణమించింది. తర్వాత ప్రతిపక్షం దూకుడు మొదలుపెట్టింది. ఇటీవల అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి.



తృణమూల్‌కు చెందిన 28 మంది లోక్‌సభ సభ్యుల్లో 20 మంది వేరుకుంపటి పెట్టుకొని అధికారపక్షానికి మద్దతు పలికారు. ఇండియా కూటమితో డీఎంకే తెగదెంపులు చేసుకుంది. ఈ రెండు అవకాశాలను అనుకూలంగా మలచుకునే పనిలో భాజపా నాయకత్వం తలమునకలైంది. ఇదివరకు డీలిమిటేషన్ బిల్లులో సీట్లపెంపు ప్రతిపాదన ఉన్నా దానికి ప్రాతిపదికను పెట్టలేదు. ఈసారి అలాకాకుండా.. రాష్ట్రాల్లో ఇప్పుడున్న సీట్లను 50శాతం మేర పెంచుతామని, దానివల్ల
లోక్‌సభలో ప్రాతినిధ్య నిష్పత్తి యథాతథంగా కొనసాగుతుందని భరోసా ఇవ్వడానికి బిజెపి సమాయత్తమైంది. ఈ మార్పునకు ఇప్పటికే ఇండియా కూటమిలోని శరద్‌పవార్ పార్టీ ఆకర్షితమైంది. 50శాతం సీట్లు పెంచేలా బిల్లులో స్పష్టత ఇస్తే మద్దతు ఇవ్వడానికి అభ్యంతరం లేదని ప్రకటించింది. డీఎంకే కూడా వ్యతిరేకించకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. భాజపా నాయకత్వం ఈ అంశంపై అన్ని పార్టీలతో తెరవెనుక మంత్రాంగం నెరపుతోంది. ప్రధానంగా డిఎంకె, శరద్ పవార్
నేతృత్వంలోని ఎన్సీపిలను బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది. తృణమూల్ చీలిపోవడం, మరోపార్టీ ఇండియా కూటమికి దూరంగా ఉండటంతో తమకు ఇంతకంటే మంచి తరుణం రాదని భావించి.. మిగిలిన పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలను కమలనాథులు ముమ్మరం చేశారు. ఇప్పటికే భాజపా అత్యున్నత నాయకత్వం ప్రధానమంత్రి నివాసంలో దీనిపై చర్చించి వ్యూహరచన చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం లోక్‌సభలో ఎన్డీయే కూటమికి 293 సీట్లున్నాయి. తృణమూల్ నుంచి విడిపోయిన 20 మంది, ఉద్ధవ్‌ఠాక్రే శివసేన నుంచి బయటపడిన ఆరుగురు ఎంపీలను కలిపితే ఆ సంఖ్య 319కి చేరనుంది. శరద్‌పవార్ పార్టీకి చెందిన 8 మంది మద్దతు లభిస్తే 327కి, డీఎంకే అండగా నిలిస్తే ఈ సంఖ్య 349కి చేరుతుంది. 2/3వ వంతు బలమైన 360ని చేరుకోవడానికి మరో 11మంది అవసరమవుతారు. వైకాపాకు చెందిన నలుగురు, ఒక స్వతంత్ర సభ్యుడు మద్దతు పలకడానికి సిద్ధంగా ఉన్నారు. అంటే ఇంకా ఆరుగురు తక్కువవుతారు. ఒకవేళ డీఎంకే గైర్హాజరైతే సభ సంఖ్యాబలం 518కి తగ్గుతుంది. అప్పుడు హాజరైనవారిలో 346 మంది మద్దతిస్తే చాలు. సభలోని 540 మంది హాజరైతేనే మెజార్టీకి 360 మంది అవసరం అవుతారు. మొత్తంగా బిజెపి వ్యూహం ఫలిస్తుందా లేకపోతే బెడిసి కొడుతుందా అన్నది చూడాలి.

# మాది ఇన్వెస్టర్ల ఫ్రెండీ ప్రభుత్వం

### -రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**అమరావతి,జూలై 17: (ప్రజావినికిడి):**
భారత్ టెక్స్ -2026 ఈవెంట్ లో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మొదటి రోజు బిజీగా గడిపారు. పలువురు జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, కొనుగోలుదారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల రాకకు, పరిశ్రమల స్థాపనకు తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని, ఇన్వెస్టర్లకు ఫ్రెండీ ప్రభుత్వమని తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామంటూ, ఏపీలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి సవిత కోరారు. ఈ సందర్భంగా చేనేత వస్త్రాల కొనుగోలుకు సంబంధించి పలు ఆర్డర్లు సైతం చేనేత, జౌళి శాఖకు వచ్చాయి. ఈ నెల 14 నుంచి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అతిపెద్ద అంతర్జాతీయ టెక్స్‌టైల్ ప్రదర్శన భారత్ టెక్స్ -2026 ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ టెక్స్ ఈవెంట్లో రాష్ట్రానికి చెందిన టెక్స్ టైల్స్ ఉత్పత్తుల అమ్మకాలే లక్ష్యంగా మంత్రి సవిత రెండ్రోజుల పర్యటనకు గురువారం ఢిల్లీ చేరుకున్నారు. మొదటి రోజు పలువురు జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, కొనుగోలుదారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో



ప్రపంచ ప్రఖ్యాత గాంచిన వివిధ ప్రాంతాల చేనేత వస్త్రాల ప్రాముఖ్యత తో పాటు ఆయా వస్త్రాల తయారీలో కలంకారీ నైపుణ్యం వినియోగంపైనా వారికి వివరించారు. ముఖ్యంగా రాష్ట్రంలో పెట్టుబడుల స్థాపనకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత వివరించారు. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతానికి పైగా ఏపీకే తరలొస్తున్నాయన్నారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం నెలకొల్పేలా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అండగా ఉంటున్నారన్నారు. తమది ఇన్వెస్టర్లకు ఫ్రెండ్లీ ప్రభుత్వమని మంత్రి సవిత స్పష్టంచేశారు. భారత్ టెక్స్ 2026లో ఏర్పాటు చేసిన ఏపీ పెవిలియన్ కు విశేష స్పందన లభిస్తోంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత ఉత్పత్తుల కొనుగోలుకు పలువురు జాతీయ, అంతర్జాతీయ కొనుగోలుదారులు ఆసక్తి చూపారు. ముఖ్యంగా చేనేత వస్త్రాలపై కలంకారీ చీరలు, ఇతర ఉత్పత్తులు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

భారతదేశ అతిపెద్ద అంతర్జాతీయ టెక్స్‌టైల్ ప్రదర్శనకు విచ్చేసిన మంత్రి సవిత పలువురు పెట్టుబడిదారులు, కొనుగోలుదారులతో భేటీ అయ్యారు. అరవింద్ ఫ్యాబ్రిక్ సీఈవో డాక్టర్ పరమ్ షా, భారత్ టెక్స్ 2026 ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ నరేన్ గోయెంకాతో పలు అంశాలపై చర్చించారు. వారితో పలువురు విదేశీ కొనుగోలుదారులతోనూ చర్చలు జరిపారు. రెండోరోజు శుక్రవారం కూడా మంత్రి సవిత భారత్ టెక్స్ ఈవెంట్ లో పాల్గొనబోతున్నారు. సాయంత్రం ఢిల్లీలో ఆధునీకరించిన లేపాక్షి షో రూమ్ ను మంత్రి సవిత ప్రారంభించనున్నారు. అంతకు ముందు ఢిల్లీ పర్యటనకు వచ్చిన మంత్రి సవితకు కేంద్ర హ్యాండ్లూమ్ ఎక్స్ పోర్ట్ ప్రోమోషనల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్, ఏపీహెచ్డీసీ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాదరావు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు ఘన స్వాగత పలికారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



## రోహిత్ ఖాతాలో అన్‌బిలీవబుల్

# వరల్డ్ రికార్డులు




ఇప్పటికే టీ20లు, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ.. కేవలం 2027 వన్డే వరల్డ్ కప్ కోసమే బరిలోకి దిగుతున్నాడు. అయితే తాజాగా ప్రపంచకప్ ప్రణాళికల్లో రోహిత్ లేదని బీసీసీఐ తేల్చి చెప్పినట్లు సమాచారం. ఇంగ్లాండ్ తో జరిగే మూడో వన్డే తర్వాత తను క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించ వచ్చనే ఊహాగానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అతని అద్భుత రికార్డుల గురించి తెలుసుకుందాం. ఇండియా క్రికెట్ టీమ్ స్టార్ ఓపెనర్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ లిమిటెడ్ ఓవర్ల ఫార్మాట్ లో ప్రపంచంలోనే మోస్ట్ డేంజరస్ బ్యాటర్ గా సరికొత్త హిస్టరీ క్రియేట్ చేశాడు. వన్డే ఇంటర్నేషనల్స్ హిస్టరీలోనే ఒకే ఒక్క మ్యాచ్ లో 264 రన్స్ సంచలన స్కోర్ కొట్టి హైయెస్ట్ ఇండివిడ్యువల్ స్కోరర్ గా అగ్రస్థానంలో నిలిచాడు. వరల్డ్ వైడ్ గా వన్డే ఫార్మాట్ లో మూడు డబుల్ సెంచరీలు బాదిన ఏకైక ఏకైక క్రికెటర్ గా రోహిత్ నిలిచాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ లోని అన్ని ఫార్మాట్లు కలుపుకుని ఏకంగా 600 కి పైగా సిక్సర్లు బాది గ్లోబల్ సిక్స్-హిట్ లీడర్ గా సరికొత్త రికార్డ్ నెలకొల్పాడు. 2019 ఐసీసీ మెన్స్ వన్డే వరల్డ్ కప్ లో ఒకే ఎడిషన్ లో ఐదు సెంచరీలు కొట్టిన ఫస్ట్ మేల్ క్రికెటర్ గా హిస్టరీ క్రియేట్ చేయడంతో పాటు, కెప్టెన్ గా ఇండియాకు 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్, 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని అందించి రెండు ఐసీసీ టైటిళ్లు అందించిన లీడర్ గా ధోనీ తర్వాత స్థానంలో ఉన్నాడు. వన్డే, టీ20 ఫార్మాట్లలో రోహిత్ శర్మ సాధించిన అఫీషియల్ కెరీర్ రికార్డుల కంప్లీట్ డేటా చూస్తే, స్టులు 67 టెస్టులలో 4,300కిపైగా పరుగులతో పాటు 12 సెంచరీలు చేశాడు. అలాగే 287 వన్డేలలో 11,730 పరుగులు, 33 సెంచరీలు నమోదు చేశాడు. 159 టీ20లలో 4,231 పరుగులు చేయగా, అందులో 5 సెంచరలు ఉన్నాయి. రోహిత్ శర్మ వన్డే క్రికెట్ లో చూపించిన ఇంపాక్ట్, అతని సాలిడ్ రన్ రేట్ ఇంటర్నేషనల్ క్రికెట్ లోనే లెజెండరీగా నిలిచాయని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రెజెంట్ వన్డేలలో రోహిత్ శర్మ మోస్ట్ డిస్ట్రక్టివ్ ప్లేయర్లలో ఒకరు. అలాగే కెప్టెన్ గా కూడా వన్డే ప్రపంచకప్ ఫైనల్ కు 2011 తర్వాత రోహితే చేర్చడం విశేషం. సొంతగడ్డపై 2023లో జరిగిన ఎడిషన్ లో ఇండియా రన్నరప్ గా నిలిచింది. వన్డే, టీ20 ఫార్మాట్లలో రోహిత్ శర్మ సాధించిన అఫీషియల్ కెరీర్ రికార్డుల కంప్లీట్ డేటా చూస్తే, స్టులు 67 టెస్టులలో 4,300కిపైగా పరుగులతో పాటు 12 సెంచరీలు చేశాడు. అలాగే 287 వన్డేలలో 11,730 పరుగులు, 33 సెంచరీలు నమోదు చేశాడు. 159 టీ20లలో 4,231 పరుగులు చేయగా, అందులో 5 సెంచరలు ఉన్నాయి. రోహిత్ శర్మ వన్డే క్రికెట్ లో చూపించిన ఇంపాక్ట్, అతని సాలిడ్ రన్ రేట్ ఇంటర్నేషనల్ క్రికెట్ లోనే లెజెండరీగా నిలిచాయని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రెజెంట్ వన్డేలలో రోహిత్ శర్మ మోస్ట్ డిస్ట్రక్టివ్ ప్లేయర్లలో ఒకరు. అలాగే కెప్టెన్ గా కూడా వన్డే ప్రపంచకప్ ఫైనల్ కు 2011 తర్వాత రోహితే చేర్చడం విశేషం. సొంతగడ్డపై 2023లో జరిగిన ఎడిషన్ లో ఇండియా రన్నరప్‌గా నిలిచింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ హిస్టరీలోనూ రోహిత్ శర్మ ఒక సంచలన రికార్డ్ క్రియేట్ చేశాడు. ఐపీఎల్ లో మొత్తం సిక్స్ టైమ్స్ టైటిల్ విన్నర్ గా నిలిచాడు. ఫస్ట్ 2009 లో డెక్కన్ చార్జర్స్ టీమ్ లో ప్లేయర్ గా టైటిల్ గెలవగా, ఆ తర్వాత ముంబై ఇండియన్స్ కు కెప్టెన్ గా మారి ఏకంగా ఐదు అద్భుతమైన ఐపీఎల్ ట్రోఫీలను (2013, 2015, 2017, 2019, 2020) అందించి లీగ్ హిస్టరీలోనే మోస్ట్ సక్సెస్ ఫుల్ కెప్టెన్ గా నిలిచాడు. ముంబై ఇండియన్స్ ను లీగ్ లోనే ఒక మోస్ట్ రెస్పెక్టెడ్ టీమ్ గా బిల్డ్ చేయడంలో రోహిత్ కీ రోల్ ప్లే చేశాడు. ఐపీఎల్లో కేవలం కెప్టెన్సీ లోనే కాకుండా బ్యాటింగ్ లోనూ రోహిత్ శర్మ ఒక ఎలైట్ రన్ స్కోరర్ గా నిలిచాడు. లీగ్ లో ఏకంగా 6,000 కంటే ఎక్కువ రన్స్ స్కోర్ చేయడంతో పాటు మల్టిపుల్ సెంచరీలు, హాఫ్ సెంచరీలు బాదాడు. లీగ్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఇండియన్ ప్లేయర్ గా రోహిత్ పేరిట ఒక క్రేజీ రికార్డ్ ఉంది. ఈ సాలిడ్ పర్ఫార్మెన్స్ ల వల్లే ఐపీఎల్ హిస్టరీలోనే ఒక అల్-టైమ్ గ్రేట్ స్టాల్వర్ట్ గా రోహిత్ శర్మ నిలిచాడు. ఏదేమైనా రిటైర్మెంట్ గురించి రోహిత్ నుంచి స్పష్టత రాకపోయినా, మూడో వన్డే తర్వాత ఈ విషయంపై క్లారిటీ వచ్చే అవకాశముంది. మరోవైపు రిటైర్మెంట్ వార్తతో హిట్ మ్యాన్ అభిమానులు ఉలిక్కి పడుతున్నారు. సోషల్ మీడియాలో రోహిత్ గురించి పోస్టులు పెడుతున్నారు. తన ఘనతల గురించి, ట్రేడ్ మార్క్ పుల్ షాట్ గురించి మాట్లాడుతున్నారు.

## రికార్డు క్రియేట్ చేసిన జో రూట్..!

భారత్‌తో జరిగిన రెండో వన్డేలో, ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ 99 పరుగులతో నాటౌట్‌గా నిలిచి అరుదైన రికార్డు సాధించాడు. వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన మొట్టమొదటి ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌గా అతడు చరిత్ర సృష్టించాడు. కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రూట్ అద్భుత ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. ఛేజింగ్‌లో జట్టును ముందుండి నడిపించాడు. భారత్ నిర్దేశించిన 234 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అతడు 99 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. తన 17న వన్డే సెంచరీకి కేవలం ఒక్క పరుగు దూరంలో నిలిచిపోయాడు. ఈ ఉత్కంఠభరితమైన ముగింపుతో, ఈ సీనియర్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ మొత్తం వన్డే చరిత్రలో 99 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన 17వ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. గతంలో అలెన్ లాంబ్, అలెక్స్ హేల్స్, జోస్ బట్లర్ వంటి పలువురు ఇంగ్లాండ్ ఆటగాళు 50 ఓవర్ల ఫార్మాట్‌లో 99 పరుగుల వద్ద ఔట్ అయ్యారు. అయితే సక్సెస్‌ఫుల్ ఛేజింగ్‌లో చివరి వరకూ క్రీజులో ఉండి.. సెంచరీకి కేవలం ఒక పరుగు దూరంలో నిలిచిన తొలి ఇంగ్లీష్ ఆటగాడు రూట్ మాత్రమే కావడం గమనార్హం. ఇంగ్లాండ్ ఛేజింగ్ చివరి దశలో ఈ ఘనత నమోదైంది. నిజానికి రూట్ ఈజీగా సెంచరీ చేసేలా కనిపించాడు. 234 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్.. 42 ఓవర్లు ముగిసే సరికి 214/6తో నిలిచింది. ఆ సమయంలో రూట్.. 130 బంతుల్లో 97 రన్స్ చేశాడు. ఇంగ్లాండ్ విజయానికి ఇంకా 20 రన్స్ అవసరం. కానీ గస్ అట్కిన్సన్.. రూట్‌కు సెంచరీని దూరం చేశాడు. 16 బంతుల్లో 23 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. దీంతో రూట్ ఆట చివరకు.. 133 బంతుల్లో 99 పరుగులు చేసి



నాటౌట్‌గా మిగిలిపోయాడు. సెంచరీ మిస్ అయినా.. రూట్ ఇంగ్లాండ్‌ను ఒంటిచేత్తో గెలిపించాడు. మిగతా బ్యాటర్లు విఫలమైన ఇదే పిచ్‌పై నిలకడగా రాణించి.. సిరీస్‌ను ఇంగ్లాండ్ 1-1తో సమం చేయడంలో కీలకపాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

## అంతర్జాతీయ క్రికెట్‌లో రికార్డు సృష్టించిన కోహ్లీ

భారత క్రికెట్ దిగ్గజం, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డే మ్యాచ్ ద్వారా కోహ్లీ తన కెరీర్‌లో మరో అరుదైన మైలురాయిని దాటాడు. ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పేరిట ఉన్న రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు. 561వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన కోహ్లీ.. 560 మ్యాచ్‌లు ఆడిన రికీ పాంటింగ్‌ను అధిగమించి ఈ ఎలైట్ లిస్టులో ఐదో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. కోహ్లీ తన అంతర్జాతీయ కెరీర్‌ను 2008లో ప్రారంభించాడు. అప్పటి నుంచి ఇప్పటివరకు కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం టెస్ట్, టీ20లకు వీడ్కోలు పలికి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. ఫార్మాట్ ఏదైనా తనదైన బ్యాటింగ్‌తో జట్టుకు ఎన్నో అపురూప విజయాలు అందించిన కోహ్లీ, ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో చారిత్రాత్మక రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పుడు ఏకంగా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన లెజెండరీ ఆటగాళ్ల సరసన నిలిచి తన స్థాయి ఏంటో మరోసారి ప్రపంచానికి నిరూపించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ 664 మ్యాచులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతడి తర్వాత శ్రీలంక మాజీ ఆటగాళ్లు మహేల జయవర్ధనే 652 మ్యాచులతో రెండో స్థానంలో, కుమార సంగక్కర 594 మ్యాచులతో మూడో స్థానంలో, సనత్ జయసూర్య 586 మ్యాచులతో నాలుగో స్థానంలో ఉన్నారు. ప్రస్తుతం ఐదో స్థానంలో ఉన్న కోహ్లీ.. యాక్టివ్ క్రికెటర్లలో అందరికంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 538 మ్యాచులతో ఈ జాబితాలో ఏడో స్థానంలో ఉన్నాడు. కోహ్లీ వయసు, ఫామ్‌తో సంబంధం లేకుండా నిరంతరం కష్టపడుతూ ఫిట్‌నెస్ విషయంలో యువ ఆటగాళ్లకు రోల్ మోడల్‌గా నిలుస్తున్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ద్వారా రీఎంట్రీ ఇచ్చిన అతడు.. గురువారం జరిగిన రెండో వన్డేలో హాఫ్ సెంచరీతో సత్తాచాటాడు.




## చరిత్ర సృష్టించిన కీరన్ పొలార్డ్!

వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం కీరన్ పొలార్డ్ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో 1000 సిక్సర్లను పూర్తి చేసుకున్నాడు. తద్వారా ప్రపంచంలోనే ఈ ఘనతను అందుకున్న రెండో బ్యాటర్‌గా నిలిచాడు. అగ్రరాజ్యం అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో ముంబై న్యూయార్క్‌కు సారథ్యం వహిస్తున్న పొలార్డ్.. వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన ఎలిమినేటర్-1 మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన పొలార్డ్.. 25 బంతుల్లోనే 250కి పైగా స్ట్రైక్‌రేట్‌తో 64 పరుగులు చేశాడు. ఇందులో 8 భారీ సిక్సర్లు ఉన్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు 1000 సిక్సర్ల మైలురాయికి 7 సిక్సర్ల దూరంలో ఉన్న పొలార్డ్.. ఈ మ్యాచ్‌లో 8 బాది ఈ అరుదైన ఫీట్ సాధించాడు. 39 ఏళ్ల ఏళ్ల వయసులో పొలార్డ్ ఈ ఫీట్ సాధించాడు. టీ20 క్రికెట్‌లో అత్యధిక సిక్సర్ల రికార్డ్ వెస్టిండీస్‌కే చెందిన యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ పేరిట ఉంది. అతను 463 మ్యాచ్‌ల్లో 1056 సిక్సర్లు కొట్టాడు. 745 మ్యాచ్‌లు ఆడిన పొలార్డ్.. గేల్ రికార్డ్‌ను అధిగమించడానికి ఇంకా 56 సిక్సర్లు కావాలి. ఈ జాబితాలో వెస్టిండీస్‌కే చెందిన ఆండ్రీ



రస్సెల్ 792 సిక్సర్లతో మూడో స్థానంలో ఉన్నాడు. ఈ మ్యాచ్ కీరన్ పొలార్డ్ రాణించినా ముంబై న్యూయార్క్‌కు ఓటమి తప్పలేదు. ఆండ్రీస్ గౌస్ అద్భుత శతకంతో వాషింగ్టన్ ఫ్రీడమ్ 6 వికెట్ల తేడాతో ముంబై న్యూయార్క్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎంఐ న్యూయార్క్ నిర్ణీత 20 ఓవర్లలో 267 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. నికోలస్ పూరన్(33 బంతుల్లో 5 ఫోర్లు, 13 సిక్స్‌లతో 106) సెంచరీతో చెలరేగగా.. కీరన్ పోలార్డ్(25 బంతుల్లో ఫోర్, 8 సిక్స్‌లతో 64) హాఫ్ సెంచరీతో రాణించాడు. అనంతరం వాషింగ్టన్ ఫ్రీడమ్ 18.4 ఓవర్లలో 270 పరుగులు చేసి రికార్డ్ విజయాన్ని అందుకుంది. కెప్టెన్ స్టీవ్ స్మిత్(110లి), ఆండ్రిస్ గోస్(132) శతకాలతో చెలరేగాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే అతిపెద్ద ఛేజింగ్ రికార్డ్‌ను సొంతం చేసుకుంది.

## తొలిసారి జపాన్ ఓపెన్ సెమీస్‌కు పీవీ సింధు



**హైదరాబాద్ :** తన సుదీర్ఘ కెరీర్‌లో తొలిసారిగా భారత స్టార్ షట్లర్ పీవీ సింధు జపాన్ ఓపెన్ సూపర్ 750 టోర్నీ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో ప్రత్యర్థి నొజుమి ఒకుహర వైదొలగడంతో సింధుకు వాకోవర్ లభించింది. రెండు ఒలింపిక్ పతకాలు సాధించిన సింధు, జపాన్ ఓపెన్‌లో ఇదే ఆమె అత్యుత్తమ ప్రదర్శన. సెమీఫైనల్స్‌లో ఆమె ఒలింపిక్ ఛాంపియన్ చెన్ యుఫైతో తలపడనుంది. 15 ఏళ్ల తర్వాత భారత మహిళా షట్లర్ ఈ టోర్నీలో సెమీఫైనల్ చేరడం విశేషం. గతంలో సైనా నెహ్వాల్ 2011లో సెమీస్‌కు చేరి ఓటమిపాలైంది.

# తెలుగు ఇండస్ట్రీని ఆకాశానికెత్తిన రకుల్ ప్రీత్.. బాలీవుడ్‌పై తీవ్ర విమర్శలు

టాలీవుడ్, బాలీవుడ్ చిత్ర పరిశ్రమల పనితీరుపై కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని సహకార స్ఫూర్తిని కొనియాడిన ఆమె, బాలీవుడ్‌లో మాత్రం అభద్రతాభావం, అసూయ వంటి ధోరణులు ఎక్కువగా కనిపిస్తాయని అభిప్రాయపడ్డారు.

ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్, తన సినీ ప్రయాణం మొదలైన తెలుగు చిత్ర పరిశ్రమపై ప్రశంసలు కురిపించారు. "టాలీవుడ్‌లో ఒకరి సినిమాలను మరొకరు బహిరంగంగా ప్రోత్సహిస్తారు. తోటి నటీనటుల చిత్రాల ట్రైలర్లను వడుదల చేయడం, వేడుకలకు హాజరవ్వడం వంటివి ఇక్కడ సాధారణం. వృత్తిపరమైన పోటీ ఉన్నప్పటికీ, ఒకరి విజయాన్ని మరొకరు మనస్ఫూర్తిగా ఆస్వాదిస్తారు" అని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంలో బాలీవుడ్ పరిస్థితి భిన్నంగా ఉంటుందని, అక్కడ అసూయ, అభద్రతాభావం కారణంగా పరస్పర సహకారం చాలా తక్కువని ఆమె అన్నారు. కొందరు కావాలనే ఇతరులపై ప్రతికూల ప్రచారాలు (నెగెటివ్ పీఆర్ క్యాంపెయిన్లు) నిర్వహిస్తారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "తెలుగు పరిశ్రమలో ఐక్యత, సహృద్భావం మెండుగా ఉంటాయి. ఈ లక్షణాలను హిందీ పరిశ్రమ కూడా అలవర్చుకుంటే అది మరింత బలోపేతం అవుతుంది" అని రకుల్ సూచించారు. గతంలోనూ అల్లు అర్జున్, మహేశ్ బాబు వంటి అగ్ర హీరోల వినయాన్ని, వృత్తి పట్ల వారికున్న నిబద్ధతను ఆమె కొనియాడారు. దక్షిణాదిలో గడించిన అనుభవాలే తన కెరీర్‌ను తీర్చిదిద్దాయని, ఇక్కడి ప్రేక్షకుల ఆదరణ వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని ఆమె కృతజ్ఞత చాటుకున్నారు. రకుల్ చేసిన ఈ వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. తన ఎదుగుదలకు తోడ్పడిన పరిశ్రమ పట్ల ఆమె చూపిన గౌరవానికి నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఉప ఎన్నికలకు సిద్ధం

## టాలీవుడ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ సంచలన నిర్ణయం..



టాలీవుడ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ (ఒఖీణణూా) కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం అసోసియేషన్ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్టు ప్రకటించింది. ఫెడరేషన్ జోక్యాన్ని ఖండిస్తూ లేఖ విడుదల చేసిన అసోసియేషన్, ఖాళీ అయిన పోస్టులకు ఎన్నికలు నిర్వహించాలని మెజార్టీ సభ్యుల డిమాండ్ మేరకు ఉప ఎన్నికలకు నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ప్రక్రియను జులై 20న నామినేషన్లు దాఖలు స్వీకరించడంతో ప్రారంభించనున్నట్లు అసోసియేషన్ ప్రకటించింది. ఎన్నికల అధికారి అదే రోజు నుంచి నామినేషన్ల పరిశీలన చేయనున్నట్లు తెలిపింది. జులై 22 వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేసింది.

ఎన్నికల నిబంధనల ప్రకారమే ఈ ఎలక్షన్స్ జరుగుతాయని అసోసియేషన్ తెలిపింది. అసోసియేషన్‌లో ఇటీవల జరిగిన వివాదం నేపథ్యంలో 10 మంది సభ్యులను సస్పెండ్ చేశారు. మిగిలిన ఆరుగురు కూడా ఉప ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించడంతో అసోసియేషన్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు అసోసియేషన్ స్పష్టం చేసింది.

# సరికొత్త సామాజిక క్యాంపెయిన్.. రకుల్, సమంతలకు కాజల్ సవాల్!

ఆహార కల్తీ, ప్రజలపై పడుతున్న దుష్ప్రభావాలపై క్యాంపెయిన్

మనం తినే ఆహారం నిజంగానే సురక్షితమా అని ప్రశ్న

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ తన లేటెస్ట్ చిత్రం 'ది ఇండియన్ స్టోరీ' ప్రమోషన్స్‌లో భాగంగా సామాజిక అవగాహన క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. పురుగుమందుల వాడకం, ఆహార కల్తీ, దానివల్ల ప్రజల ఆరోగ్యంపై పడుతున్న దుష్ప్రభావాలను ఈ సినిమాలో చూపించారు. చేతన్ డీకే దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో కాజల్, శ్రేయస్ తల్పడే జంటగా నటించారు.

ఈ క్రమంలో, కాజల్ #WhatsOnYourPlateµ (మీ ప్లేట్ లో ఏముంది) అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. తన రాత్రి భోజనం ఫోటోను సోషల్ మీడియాలో పంచుకుంటూ, మనం తినే ఆహారం నిజంగా సురక్షితమేనా అని ప్రశ్నించింది. ప్రతి ఒక్కరూ తాము తినే ఆహారం పట్ల మరింత శ్రద్ధ వహించాలని కోరింది. ఈ ఛాలెంజ్‌లో టాలీవుడ్ స్టార్ హీరోయిన్లు రకుల్ ప్రీత్ సింగ్, సమంతలను కూడా పాల్గొనమని సవాల్ విసిరింది.

నటుడు శ్రేయస్ తల్పడే కూడా కాజల్ అభిప్రాయాన్ని బలపరుస్తూ పోస్ట్ చేశాడు. ప్రజలందరూ బాధ్యతాయుతమైన వినియోగదారులుగా మారాలని, మనం ప్లేట్లలో పెట్టుకుని తినే ఆహారం వెనుక ఉన్న అసలు నిజాలు, నివేదించబడని సమస్యలపై చర్చ జరగాలని శ్రేయస్ పిలుపునిచ్చాడు.

ఈ చిత్రం వివరాల్లోకి వస్తే... జీ స్టూడియోస్, ఎమ్ఐజీ ప్రొడక్షన్ స్టూడియోస్ సమర్పకులుగా



# నలుగురు హీరోయిన్లు?

## రాఘవ లారెన్స్ 30వ సినిమాపై ఆసక్తికర ప్రచారం

## లారెన్స్ సరసన సాయి పల్లవి, జాన్వీ, రుక్మిణి, కయాదు

## ఇది లారెన్స్ సొంత నిర్మాణ సంస్థలో రానున్న చిత్రం

## నూతన దర్శకుడు తిరుపుగల్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్న వైనం




నటుడు, కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ తన కెరీర్‌లో మైలురాయిగా నిలిచే 30వ సినిమాకు సిద్ధమవుతున్నారు. '=ూ-30' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్‌ను ఇటీవలే అధికారికంగా ప్రకటించారు. అయితే, సినిమా ప్రారంభం కాకముందే దీని క్యాస్టింగ్ సంచలనంగా మారింది. ఈ చిత్రంలో ఒకరు కాదు, ఏకంగా నలుగురు ప్రముఖ హీరోయిన్లు నటించనున్నారంటూ వార్తలు వచ్చాయి. ఈ భారీ చిత్రంలో సాయి పల్లవి, జాన్వీ కపూర్, రుక్మిణి వసంత్, కయాదు లోహర్ కీలక పాత్రలు పోషించనున్నారని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ నలుగురు నటీమణులకు ఉన్న క్రేజ్ దృష్ట్యా సౌత్ ఇండియన్ సినిమాలో ఇది చర్చనీయాంశం అయింది. దాంతో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి.

ఈ చిత్రాన్ని రాఘవ లారెన్స్ తన సొంత నిర్మాణ సంస్థ 'రాఘవేంద్ర ప్రొడక్షన్స్' బ్యానర్‌పై నిర్మిస్తుండటం విశేషం. తిరుపుగల్ అనే నూతన దర్శకుడు ఈ సినిమాతో పరిచయం అవుతున్నారు. సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాపై హీరోయిన్ల వార్తలతో ప్రేక్షకుల్లో ఆసక్తి రెట్టింపైంది.

# సోనమ్ వాంగ్‌చుక్‌ను చూసి '3 ఇడియట్స్' హీరో పాత్రను రూపొందించలేదు: ఆమిర్ ఖాన్



బాలీవుడ్ సూపర్ హిట్ చిత్రం '3 ఇడియట్స్'లోని ఫున్‌సుఖ్ వాంగ్డూ పాత్ర ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పాత్రను అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్ పోషించిన సంగతి తెలిసిందే. అయితే, ఆ పాత్రకు లడఖ్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ స్ఫూర్తి అని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ విషయంపై ఆమిర్ ఖాన్ స్వయంగా స్పందించారు. ఆ ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. సోనమ్ వాంగ్‌చుక్‌కు, ఆ పాత్రకు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. లండన్ ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమిర్ మాట్లాడారు. '3 ఇడియట్స్' కథా చర్చల సమయంలో తమకు సోనమ్ వాంగ్‌చుక్ గురించి తెలియదని పేర్కొన్నారు. వ్యక్తిగతంగా కూడా ఆయన్ను ఎప్పుడూ కలవలేదని చెప్పారు. అందుకే ఫున్‌సుఖ్ వాంగ్డూ పాత్రను ఆయన జీవితం ఆధారంగా రూపొందించలేదని స్పష్టం చేశారు. ఈ సినిమాలో 'చతుర్' పాత్ర పోషించిన ఓమీ వైద్య విడుదల చేసిన ఒక వీడియోపై కూడా ఆమిర్ స్పందించారు. ఫున్‌సుఖ్ పాత్ర సోనమ్ వాంగ్‌చుక్‌ను చూసి రూపొందించారని ఓమి చెప్పడం సరికాదని ఆయన అన్నారు. ఆ వ్యాఖ్యల్లో వాస్తవం లేదని తేల్చిచెప్పారు. అయితే, సోనమ్ వాంగ్‌చుక్ చేస్తోన్న సామాజిక సేవలను తాను ఎంతగానో గౌరవిస్తానని ఆమిర్ తెలిపారు. ప్రస్తుతం ఆయన చేస్తోన్న నిరవధిక నిరాహార దీక్ష గురించి ప్రస్తావిస్తూ.. సోనమ్ ఆరోగ్యం క్షీణిస్తోందని, దీక్ష విరమించాలని పలువురు కోరుతున్నారని చెప్పారు. వాంగ్‌చుక్‌ను గౌరవించడానికి '3 ఇడియట్స్' పాత్రతో ముడిపెట్టాల్సిన అవసరం లేదని, ఆయన చేస్తోన్న కృషి అసామాన్యమైనదని ఆమిర్ కొనియాడారు. నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో సోనమ్ వాంగ్‌చుక్ గత 20 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. రోజురోజుకూ ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండడంతో వెంటనే దీక్ష విరమించాలని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వం ఆయన డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవడం లేదనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి.

# ఓటీటీలోకి వచ్చేసిన 'మా ఇంటి బంగారం'..



స్టార్ హీరోయిన్ సమంత సుమారు మూడేళ్ల విరామం తర్వాత 'మా ఇంటి బంగారం' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు. థియేటర్లలో బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో వసూళ్లు రాబట్టిన ఈ సినిమా, ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు ఓటీటీ వేదికపైకి వచ్చేసింది. హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రాల్లో రూ. 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన తొలి తెలుగు సినిమాగా చరిత్ర సృష్టించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్, ఇప్పుడు డిజిటల్ ప్రియుల ముందుకు వచ్చింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ 'జియో హాట్‌స్టార్' దక్కించుకుంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే గురువారం అర్ధరాత్రి నుంచే ఈ చిత్రం స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ సినిమాను విడుదల చేశారు. దీంతో దక్షిణాది సినీ ప్రియులు ఈ చిత్రాన్ని వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు. థియేటర్లలో కుటుంబ ప్రేక్షకులను, ముఖ్యంగా మహిళలను ఎంతగానో ఆకట్టుకున్న ఈ సినిమా, ఇప్పుడు ఓటీటీలోనూ అదే ఆదరణ పొందుతుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613